

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో
# యువత భాగస్వామ్యం కావాలి...

2లో

ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.. రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్న ఎస్పీ


వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 12, మే 2026 16 పేజీలు






# ఆ గ్రామానికి సర్పంచ్ ఉన్నా లేనట్లే..

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో ఆ గ్రామానికి సర్పంచ్ ఉన్నా లేనట్లే.. పేరుకు కొడుకు సర్పంచ్ పెత్తనం అంతా తండ్రి చేతుల్లోనే.. వివరాల్లోకి వెళితె మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల్లో సృజనాత్మకతను, నైపుణ్యతను పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సంలో భాగంగా గ్రామ సర్పంచ్ లేకపోవడంతో సర్పంచ్ తండ్రి అధికారుల సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించాడు. ప్రభుత్వ కార్యక్రమాన్ని సర్పంచ్ తండ్రి ఎలా ప్రారంభిస్తాడని గ్రామస్థులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు.

2లో

పట్టణంలో సర్పంచ్.. గ్రామంలో తండ్రి పెత్తనం

ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్న వైనం

జయ్యారంలో ప్రభుత్వ నిబంధనలకు తూట్లు

# అద్భుత బలశాలి హనుమంతుడు

కార్యసాధకుడు, మహా జ్ఞాన సంపన్నుడు.. హనుమాన్ చాలీసా పారాయణం

అభిషేకాలు, ఆకు పూజకు ప్రాధాన్యత..

2లో

## నలుగురు మావోయిస్టుల అరెస్టు..
# తెలంగాణలో కలకలం..

గడువు ముగిసిన కదలికలు ఆగిపోలే..

2లో










# అద్భుత బలశాలి హనుమంతుడు

## కార్యసాధకుడు, మహా జ్ఞాన సంపన్నుడు
## హనుమాన్ చాలీసా పారాయణం
## అభిషేకాలు, ఆకు పూజకు ప్రాధాన్యత
## కేసరి నందనుడు, అంజనీ పుత్రుడు
## హనుమజ్జయంతికి ఆలయాలు ముస్తాబు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో శ్రీరామచంద్రుడికి నమ్మిన బంటు. ధైర్యశాలి. ఎక్కడ రామనామం వినిపిస్తుందో అక్కడ ఆంజనేయుడు ఉంటాడు. శ్రీరాముని కీర్తన జరిగే చోట హనుమంతుడు పులకితుడై అంజలి జోడించి ఉంటాడు. శ్రీరామచంద్రుడికి అత్యంత విధేయుడు. విశ్వాస పాత్రుడు. శ్రీరామ బంటుగా పేరు ప్రఖ్యాతలు గడించాడు. నేడు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా హనుమాన్ జయంతి వేడుకలకు ఆలయాలు ముస్తాబయ్యాయి. సంవత్సరంలో రెండుసార్లు హనుమాన్ జయంతి వస్తుంది. జిల్లాల్లో శ్రీ ఆంజనేయస్వామి, శ్రీ కోదండ రామస్వామి ఆలయాల్లో హనుమ జయంతి వేడుకలు ఘనంగా భక్తశ్రద్ధలతో నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పలుచోట్ల సోమవారం హనుమజ్జయంతి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఏకాహం కార్యక్రమాలను ప్రారంభించారు. సోమవారం వేకువ జామున ప్రారంభించిన ఏకాహం మంగళవారం వేకువజామున ముగుస్తాయి. ఆ తర్వాత హనుమ జయంతి వేడుకలను ప్రారంభించేందుకు నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు. స్వామివారికి పంచామృత ఫలరసాలతో అభిషేకాలు నిర్వహిస్తారు. అరటి పండ్లతో విశేషాలంకరణ చేస్తారు. తమలపాకులతో భక్తిశ్రద్ధలతో ఆకు పూజ నిర్వహిస్తారు. అన్నదాన కార్యక్రమాలను చేస్తారు. ఈ కార్యక్రమాలన్నీ నిర్వహించేందుకు ఆలయాల్లో నిర్వాహకులు ఏర్పాట్లను సిద్ధం చేశారు. ప్రతి గ్రామంలో ఆంజనేయస్వామి దేవాలయాలు ఉన్నాయి. ఆంజనేయ స్వామి దేవాలయాలు లేని గ్రామాల్లో శ్రీ కోదండరామస్వామి దేవాలయాలు ఉన్నాయి. దీంతో హనుమజ్జయంతి వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశారు. దేశంలోని కొన్ని ప్రాంతాల్లో హనుమాన్ జయంతి వేడుకలను చైత్రమాసంలో శుద్ధ పౌర్ణమి రోజు జరుపుకుంటారు. మరికొన్ని ప్రాంతాల్లో వైశాఖ మాసంలో దశమి రోజు నిర్వహిస్తారు. యత్ర, యత్ర రఘునాధ కీర్తనం, తత్ర తత్ర కృతమస్త కాంజిలీమ్, భాష్ప వారి పరిపూర్ణ లోచనం, మారుతి సమత రాక్షసాంతకమ్ అంటే శ్రీరాముని కీర్తన జరిగే చోట హనుమంతుడు పులకితుడై అంజలి జోడించి ఉంటాడు. హనుమాన్ జయంతి రోజున సూర్యోదయం సమయంలో ఆంజనేయ స్వామిని ఆరాధిస్తారు. భక్తులంతా ప్రత్యేక ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. నేలపైనే నిద్రిస్తారు. బ్రహ్మచర్యాన్ని అనుసరిస్తారు. వేకువజామున స్నానాలను ఆచరించి పూజా మందిరంలో, ఆలయాల్లో హనుమంతుడికి పూజలు చేస్తారు. హనుమాన్ చాలీసా చదువుతారు. సుందరాకాండ పారాయణంతోపాటు ఆంజనేయ స్వామి దండకాన్ని కూడా చదువుతారు. ఆకు పూజలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. ఆకు పూజకు ఎంతో ప్రాధాన్యత ఉండటంతో భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆంజనేయ స్వామి కృపకు పాత్రులు అవుతారు. హనుమంతుడి జన్మదినోత్సవాన్ని హనుమజ్జయంతిగా జరుపుకుంటారు. హనుమంతుడు రాముని గొప్ప భక్తుడుగా, అచంచలమైన భక్తికి విస్తృతంగా ప్రసిద్ధి చెందాడు. హనుమంతుడు బలానికి ప్రత్యేకగా పూజించబడతాడు. ఆంజనేయుడు కేసరి, అంజనలకు జన్మించిన ఒక వానరుడు. వాయుదేవుని దివ్య పుత్రుడుగా కూడా ప్రసిద్ధి చెందాడు. అంజన ఒక శాపం కారణంగా భూమిపై జన్మించిన అప్సర. ఒక కుమారుడికి జన్మనిచ్చిన తర్వాత ఆమె ఈ శాపం నుండి విముక్తి పొందింది. హనుమంతుడి జననం గురించి వరాహ పురాణం, బ్రహ్మాండ పురాణం, వాల్మీకి రచించిన రామాయణం ప్రకారం అనేక కథలు ఉన్నాయి. రామాయణం ప్రకారం హనుమంతుడు తండ్రి కేసరి. కర్ణాటక రాష్ట్రంలోని ప్రస్తుత విజయనగర జిల్లా హంపి సమీపంలోని కిష్కింధ రాజ్యం దగ్గర ఉన్న సుమేరు అనే ప్రాంతానికి రాజు అయిన బృహస్పతి కుమారుడు. అంజన బిడ్డను కనడం కోసం శివుడిని 12 సంవత్సరాలు తీవ్రమైన ప్రార్థనలు చేసిందని రామాయణం పేర్కొంది. వారి భక్తికి సంతోషించిన శివుడు కోరుకున్న కుమారుడిని వారికి ప్రసాదించాడు. ఇది ఇలా ఉండగా ఏక్ నాథ్ రచించిన భావార్థ రామాయణం ప్రకారం అంజన రుద్రుడిని పూజిస్తున్నప్పుడు అయోధ్య రాజు దశరథుడు కూడా సంతానం నిమిత్తం గా ఋష్య శృంగ మహర్షి మార్గదర్శకత్వంలో పుత్ర కామేష్టి అనే క్రతువును నిర్వహించాడు. ఫలితంగా దశరథుడు తన ముగ్గురు భార్యలకు పాయసాన్ని పంచేందుకు తీసుకున్నాడు. పాయసాన్ని తీసుకున్న ముగ్గురు భార్యలైన కౌసల్య, సుమిత్ర, కైకేయి లకు రాముడు, లక్ష్మణ, భరత, శత్రుఘ్నులు జన్మించారు. దైవ శాసనం ప్రకారం అంజన పూజలో నిమగ్నమైన తరుణంలో అడవిపై ఎగురుతున్న ఒక గద్ద పాయసంలోని ఒక భాగాన్ని లాక్కొని కింద పడేసింది. వాయువు కింద పడుతున్న పాయసాన్ని అంజన చేతుల్లోకి అందించగా ఆమె దాని స్వీకరించింది. ఫలితంగా ఆమెకు హనుమంతుడు జన్మించాడని ఏక్ నాథ్ రచించిన భావార్థ రామాయణంలో పేర్కొన్నారు. హనుమంతుడిని రక్షణ కల్పించే శక్తి ఉన్న దైవంగా పూజిస్తారు. ఆయన ఆశీర్వాదాలను కోరుకుంటారు. భక్తులు ఆంజనేయ స్వామి దేవాలయాలను సందర్శించి హనుమంతుని విగ్రహం నుండి తమ నుదుటికి కుంకుమ పెట్టుకుంటారు. పురాణం ప్రకారం సీత తన నుదుటికి సింధూరం పెట్టుకోవడం చూసిన హనుమంతుడు ఆ ఆచారం గురించి అడిగి తెలుసుకున్నాడు. అలా చేయడం తన భర్త రాముడికి దీర్ఘాయువు లభిస్తుందని సీత బదులిచ్చింది. ఈ క్రమంలో హనుమంతుడు తన శరీరం మొత్తానికి కుంకుమ పూసుకున్నాడు. మహా జ్ఞాన సంపన్నుడిగా, అద్భుత బలశాలి, వినయ శీలి, మహా భక్తుడు, కార్యసాధకుడిగా హనుమంతుడు పేరు సాధించాడు. పట్టుదల, బుద్ధి కుశలత, సూక్ష్మ గ్రహిత్యం కు ఆంజనేయుడు ప్రతీక. తన ప్రభువైన సుగ్రీవుని, తన దైవమైన శ్రీరాముని పట్ల ప్రదర్శించిన తీరు అద్భుతం. స్ఫూర్తిదాయకం హనుమంతుడు. కార్యాన్ని తలపెడితే ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కు తగ్గే ప్రసక్తే లేకుండా నెరవేర్చే దాకా విశ్రమించని లక్షణం హనుమంతుడిది. అంగద, జాంబవంతుడు వంటి వీరులకు దాటేందుకు వీలుకాని సముద్రాన్ని దాటి లంకను చేరి సీతమ్మ జాడ కనుగొని తమ శక్తిని శత్రువులకు తెలియజేసి తిరిగి ఆ విషయాన్ని శ్రీరామునికి నివేదించే వరకు హనుమంతుడు విశ్రమించలేదు. ఈ వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఆలయాలను ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. తీవ్ర ఎండల నేపథ్యంలో విద్యుత్తు, నీటి సౌకర్యం ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి. పలుచోట్ల దాతలు ముందుకు వచ్చి వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. దాతల సహకారంతో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వేడుకలను భక్తులు కనుల విందుగా తిలకించి భగవంతుడి కృపకు పాత్రులు కానున్నారు.

# నలుగురు మావోయిస్టుల అరెస్టు..
# తెలంగాణలో కలకలం..

## గడువు ముగిసిన కదలికలు ఆగిపోలే..
## పట్టుబడ్డ వారిలో ఒక మహిళ నక్సలైట్‌తో పాటు మరో ముగ్గురు

**ములుగు జిల్లా క్రైం బ్యూరో, ప్రభాతవార్త:** భారతదేశంలో సంవత్సరాల తరబడి 16రాష్ట్రాలలో 200పై చిలుకు జిల్లాలలో మావోయిస్టు పార్టీ దాని అనుబంధ సంస్థలు కేంద్ర ప్రభుత్వంతో పాటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు జనదన్ సర్కార్ పేరుతో సమాంతర ప్రభుత్వాలను నడిపిన మావోయిస్టు పార్టీని ఎన్‌డిఏ ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలలో మావోయిస్టుల కార్యకలాపాలు దేశ అంతర్గత భద్రతకు ముప్పుగా వాటిల్లాయన్న తలంపుతో నిర్దిష్టమైన ప్రణాళికలతో మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలలో ఆపరేషన్ కగార్ 1, 2 పేరుతో మార్చి 31 2026 కల్ల టార్గెట్ చేసి ఆ సమయానికన్న ముందే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశించిన దానికన్న మంచిఫలితాలనే పొందాయి. ఇప్పటికి గత నెల రోజులుగా అనేక రాష్ట్రాలలో అటు భారత ప్రభుత్వం, ఇటు ఆయా రాష్ట్రాలు నక్సలైట్లను ఏరివేసామని, నక్సల్స్ రహిత దేశంగా మిగిలిపోయిందని చెప్పుకుంటూ అంత వేళ్ల మీద లెక్కపెట్టే కొంతమంది మిగిలిపోయారని తెలంగాణ రాష్ట్ర నేషనల్ ఇన్వేష్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) అధికారులు వెల్లడించిన విషయం విధితమే. గడువు ముగిసిన నాటి నుండి అటు చత్తీస్‌ఘడ్, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, తెలంగాణలాంటి రాష్ట్రాలలో అడపదడప అక్కడక్కడ మావోయిస్టుల లొంగుబాట్లు జరిగాయి. ఈ సంఘటనలకు భిన్నంగా తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా పెద్దమోల్ మండలం రుక్మాపూర్ సమీపంలో ఆదివారం తెల్లవారుజామున నలుగురు మావోయిస్టు నక్సలైట్లను మహారాష్ట్ర, తాండూర్ ప్రాంతానికి చెందిన పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి, ఒక మహిళతో పాటు మరో ముగ్గురు నక్సలైట్లను అదుపులోకి తీసుకున్నట్లు ప్రభాతవార్తకు సమాచారం..? పోలీసు అధికారుల కథనం మేరకు చత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన నలుగురు మావోయిస్టులపై మహారాష్ట్ర ప్రాంతంలో వారిపై అధికంగా కేసులు ఉన్నాయని తెలిసింది. ఈ నలుగురు మావోయిస్టులు వికారాబాద్ ప్రాంతంలో రైల్వే పనులు చేస్తున్న కూలీలతో కలిసి గత 10రోజులుగా పెద్దమోల్ మండలం రుక్మాపూర్ ప్రాంతంలో రైల్వే పనులు చేసుకుంటూ అక్కడి కూలీలతో కలిసి, రైల్వే కోటర్స్‌లో తలదాచుకుంటున్నట్లు పోలీసులు వెల్లడించారు. వీరి కదలికలపై పోలీస్ ఎన్ఐఏ వర్గాలకు పక్కా సమాచారం అందడంతో ఆదివారం సాయంత్రం మహారాష్ట్ర పోలీసులు పెద్దమోల్ మండలానికి వచ్చినట్లు తెలుస్తుంది. మహారాష్ట్ర పోలీసులు, ఇక్కడి తాండూర్ పోలీసు ఉన్నతాధికారులు యాభై మంది పోలీసు సిబ్బంది కలిసి తెల్లవారు 4గంటల ప్రాంతంలో రుక్మాపూర్ రైల్వే కోటర్స్‌ను చుట్టుముట్టి అందులో తలదాచుకున్న నలుగురు మావోయిస్టులను అదుపులోకి తీసుకున్నట్లు వారి వద్ద ఆయుదాలు, ఇతర పార్టీ సామాగ్రి లభించినట్లు తెలుస్తుంది. పట్టుబడ్డ మావోయిస్టులను వాహనంలో మహారాష్ట్రకు తరలించినట్లు పోలీసువర్గాలు పేర్కొంటున్నాయి. పట్టుబడ్డ మావోయిస్టుల పేర్లను, వారి ఫోటోలను వెల్లడించేందుకు పోలీసు అధికారులు మీడియా ప్రతినిధులకు నిరాకరించారు. ఒక్కసారిగా మావోయిస్టులు అరెస్టు కావడంతో తెలంగాణ ప్రాంతంలో కలకలం రేగింది. రాష్ట్ర పోలీస్ యంత్రాంగం వెల్లడించిన ప్రకారంగా మావోయిస్టు కేంద్ర కమిటీ ఒక్కరిద్దరు నేతలు, మరికొందరు వేళ్ల మీద లెక్కబెట్టే వాళ్లు తప్ప మావోయిస్టుల శకం ముగిసిందని అధికారులు ఎప్పటికప్పుడు వెల్లడిస్తునే ఉన్నారు. అయినప్పటికి అటు చత్తీస్‌ఘడ్ దండకారణ్యం, తెలంగాణ బార్డర్ ములుగు కర్రగుట్టల ప్రాంతంలో ఇప్పటికి మావోయిస్టుల కదలికలపై పోలీసులు డేఘ కండ్లతో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకుని చీమ చిట్టుక్కుమన్న చుట్టుముట్టడానికి అక్కడక్కడ సిద్దంగా ఉన్నట్లు తెలుస్తుంది. అక్కడి నుండి వికారాబాద్ జిల్లా రుక్మాపూర్ ప్రాంతానికి ఈ నలుగురు మావోయిస్టులు ఎందుకు వచ్చారన్న దానిపై జిల్లా పోలీస్ యంత్రాంగం క్షుణంగా ఆరాతీస్తున్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలి...

## ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్
## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలన్న ఎస్పీ

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, యువత రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ పిలుపునిచ్చారు. ములుగు మండల కేంద్రంలో యువతలో అవగాహన కల్పించేందుకు నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్‌ను ఎస్పీ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత మత్తు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పని సరిగా వినియోగించాలని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్, అధిక వేగం ప్రమాదాలకు కారణమవుతున్నాయని హెచ్చరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, తెలియని నంబర్లకు ఓటీపీలు, బ్యాంక్ వివరాలు చెప్పవద్దని సూచించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మండల, సబ్ డివిజన్, జిల్లా స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్లు నిర్వహించనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. కార్యక్రమంలో డీఎస్పీలు కిషోర్ కుమార్, రవీందర్, సీఐ సురేష్, పోలీసులు, ప్రజాప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

# ఆ గ్రామానికి సర్పంచ్ ఉన్నా లేనట్లే..

## -పట్టణంలో సర్పంచ్.. గ్రామంలో తండ్రి పెత్తనం
## -ప్రభుత్వ కార్యక్రమాల్లోనూ పాల్గొంటున్న వైనం
## -జయ్యారంలో ప్రభుత్వ నిబంధనలకు తూట్లు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లాలో ఆ గ్రామానికి సర్పంచ్ ఉన్నా లేనట్లే.. పేరుకు కొడుకు సర్పంచ్ పెత్తనం అంతా తండ్రి చేతుల్లోనే.. వివరాల్లోకి వెళితె మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల్లో సృజనాత్మకతను, నైపుణ్యతను పెంపొందించేందుకు సమ్మర్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవంలో భాగంగా గ్రామ సర్పంచ్ లేకపోవడంతో సర్పంచ్ తండ్రి అధికారుల సమక్షంలో కార్యక్రమాన్ని ప్రారంభించాడు. ప్రభుత్వ కార్యక్రమాన్ని సర్పంచ్ తండ్రి ఎలా ప్రారంభిస్తాడని గ్రామస్థులు తీవ్రస్థాయిలో ఆరోపిస్తున్నారు.

### పాఠశాల ప్రధానోపాధ్యాయురాలి వివరణ:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సమ్మర్ క్యాంపును ప్రారంభించగా సర్పంచ్ లేకుండా ఎలా ప్రారంభించాడని అడుగగా సర్పంచ్ గ్రామంలో లేడని హైద్రాబాద్ వెళ్లాడని బదులిచ్చారు.

### ఎంఈవో వివరణ:

ప్రభుత్వ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధి ప్రారంభించడంపై ఎంఈవోను వివరణ కొరగా జయ్యారం పాఠశాలలో సమ్మర్ క్యాంపును సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించామని తెలిపారు. ఉపసర్పంచ్ కూడా హాజరైయ్యాడని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొనకపోవడం కొసమెరుపు.

### గ్రామస్థుడు:రొట్టెల యాకన్న(గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు)

గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సమ్మర్ క్యాంపును గ్రామ సర్పంచ్, అధికారులు ప్రారంభించకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సర్పంచ్ తండ్రి కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు ఎలా ప్రారంభిస్తాడని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఎంఈవో దగ్గరుండి సర్పంచ్ తండ్రితో ప్రారంభించడం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుచుకోవడమే అన్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## కలెక్టరేట్ ఎదుట సీపీఎం ధర్నా - వరి, మొక్కజొన్న కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్




జనగామ, మే 11 ప్రభాతవార్త :
జిల్లాలో వరిధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వ ఉండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు కలెక్టరేట్ ముందు నినాదాలు చేస్తూ కల్లాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాలకారణంగా ధాన్యంతడిసి రైతులు నష్టపోతున్నారన్నారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ కొనుగోలుకేంద్రాల్లో సరైన ఏర్పాట్లు లేకపోవడం, కొనుగోలు ప్రక్రియ మందగించడంవల్ల రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వరిధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్ల త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు.

## జనగణనకు అందరూ సహకరించాలి



కొడకండ్ల, మే 11 ప్రభాతవార్త :
తెలంగాణలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణనను ప్రజల సహకారంతో విజయవంతం చేసుకుందామని కొడకండ్ల సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్ అన్నారు. కొడకండ్ల మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ఎన్యుమరేటర్ల ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ మమత సతీష్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలు సహకరించాలని వారిఇంటికి వచ్చిన ఎన్యుమరేటర్లకు పూర్తి వివరాలను సవివరంగా అందచేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు, ఉపసర్పంచ్ ఎండీ షన్న, ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

## ర్ట్రాషస్థాయి పురస్కారం అందుకున్న దుర్గవర్షిత

కొడకండ్ల, మే 11 ప్రభాతవార్త :



కొడకండ్ల మండలంలోని ఏడునూతుల జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని నూతనకంటి దుర్గవర్షిత పదవ తరగతిలో జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో మండలటాపర్‌గా నిలిచి రాష్ట్రస్థాయి పురస్కారం అందుకుంది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుజన్ క్లాస్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి, హైదరాబాద్లో నిర్వహించిన "మహాత్మా జ్యోతిబాపూలే ప్రతిభా పురస్కారాలు-2026"లో ఆమె ఈ పురస్కారం అందుకుంది. 564మార్కులతో కొడకండ్ల మండలటాపర్‌గా నిలిచిన దుర్గవర్షితకు మెమెంటో, ప్రశంసాపత్రంను నిర్వాహకులు అందజేశారు. ముఖ్య అతిథులుగా ఎంపీ ఆర్.కృష్ణయ్య, ఎంపీ మల్లు రవి, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. విద్యార్థిని సాధించిన విజయంపై ప్రధానోపాధ్యాయులు నారబోయిన యాకయ్యతోపాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తంచేశారు. గ్రామీణ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని ఈ విజయం నిరూపించిందని తెలిపారు.

## బాల్య వివాహాలను నిర్మూలించాలి



దుగ్గొండి, మే 11, ప్రభాతవార్త
వయసు నిండని చిన్నపిల్లలకు వివాహాలు చేస్తే అనారోగ్యాల భారిన పడుతారని దుగ్గొండి ఎస్ఐ రావుల రణదీర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చలపర్తి గ్రామంలో సోమవారం స్నేహ బాలిక సంఘం సమ్మర్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోక్సో చట్టాలు, సైబర్ నేరాల మొబాయిల్ వాడకంపై పిల్లలకు వివరించారు. గ్రామాల్లో విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలన్నారు. పిల్లలు తల్లిదండ్రుల మాటలు వినాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోటగిరి భాస్కర్, ఏపిఎం రమేష్‌కుమార్, సీసీ సుజాత, దామంచ రవి, జ్యోతి, కావ్య, గౌతమి, నవత తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి పథకం నిరుపేదలకు వరం



దుగ్గొండి, మే 11, ప్రభాతవార్త
జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం నిరుపేదలకు వరం లాంటిదని స్థానిక సర్పంచ్ బండారి రమేష్ అన్నారు. మండలంలోని బిక్కాజిపల్లి గ్రామంలో సోమవారం వెలుమవారి కుంటలో ఉపాధిహామి పథకం పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనిచేయాలన్నారు. గ్రామాల్లో వలసలను నివారించి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ క్లస్టర్ సీఏ సుధాకర్, ఫీల్డ్ అసిస్టెంట్ ఐలయ్య, ఆశా కార్యకర్తలు కోమల తదితరులు పాల్గొన్నారు.

## ఆగపేటలో చలివేంద్రం ప్రారంభం



నర్మెట, మే 11 ప్రభాతవార్త :
మండే ఎండలతో బాటసారులు, ప్రజల దాహార్తిని తీర్చడమే పరమావధిగా ఆగపేట గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆగపేట సర్పంచ్ డాక్టర్ పగడిపాటి రాజు, ఉపసర్పంచ్ సొక్కం అనిల్ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు, ఆగపేట ప్రజలు యువత పాల్గొన్నారు.

## మరుగుదొడ్ల నిర్మాణానికి భూమిపూజ

బచ్చున్నపేట, మే 11 ప్రభాతవార్త :



నిర్మాణానికి సోమవారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. గ్రామసర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీపీసీ చైర్మన్ మహేశ్వరి, హెచ్ఎం బాలకిషన్‌రావు, సీఆర్పీలు, గ్రామస్తులు కోపురపు ఉప్పల్‌రెడ్డి, బింగి ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు



## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నల్లబెల్లి, మే 11, ప్రభాతవార్త
ఆర్టీసీ బస్సు ఢీకొని రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ఆసరవెల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు స్థానిక పోలీసుల ఈనెల నాలుగో తేదీన ఆసరవెల్లి గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఆర్టీసీ డ్రైవర్ అంబటి సాగర్ రెడ్డి నిర్లక్ష్యంగా వేగంగా బస్సు నడుపుకుంటూ గ్రామానికి చెందిన భూక్య పుల్ సింగ్( 65) అను వ్యక్తిని ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కాగా స్థానికులు నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి అనంతరం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందగా భూక్య వీరన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై సాయి ప్రసన్న కుమార్ తెలిపారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, మే 11, ప్రభాతవార్త
గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే జన్మించే పసిపాపలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణీస్త్రీలకు బీపీ, షుగర్ రక్తపూత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు అయితే ఉచిత వైద్యం, రవాణా సౌకర్యం, మందులు అందిస్తారన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడకుండా దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిబ్బంది గ్రామాల్లో గర్భిణీ స్త్రీలను నమోదు చేయాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో డా.రాకేష్, సిహెచ్‌వో సలోమి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, హెచ్ఈ సంధ్యారాణి, ఎల్టీ స్వప్న, ఫార్మసిస్టు విజయలక్ష్మి, ఏఎన్ఎంలు రజిత, ప్రభావతి, ఆశా కార్యకర్తలు రజిత, నిర్మళ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యతండాలో దుర్గామాత ఆలయం ప్రారంభం



దుగ్గొండి, మే 11, ప్రభాతవార్త
మండలంలోని రాజ్యతండా గ్రామంలో దుర్గామాత ఆలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రారంభించారు. రాజ్యతండాలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో పదిలక్షల నిధులు మంజూరి కాగా సోమవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దుర్గామాత ఉత్సవాల్లో భాగంగా వేడుకలను ప్రారంభించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాత ఆశిస్సులతో గ్రామ ప్రజలు సు:ఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అజ్మీర రజిత తిరుపతి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్, నాయకులు దంజ్యానాయక్, బూరుగు రవీందర్, ఒలిగె నర్సింగరావు, హింగోలి రాజేశ్వర్‌రావు, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, బండారి ప్రకాష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## డీఏవో శ్రీనివాస్ గుండె పోటుతో మృతి

నర్సంపేట, మే 11, ప్రభాతవార్త



నర్సంపేట ఆర్డీవో కార్యాలయ డీఏవో శ్రీనివాస్ గుండె పోటుతో మరణించారు. సోమవారం నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో ఉమారాణి గ్రీవెన్స్ నిర్వహిస్తున్నారు. అక్కడే విధుల్లో ఉన్న డీఏవో శ్రీనివాస్ కు గుండెపోటు వచ్చి కుప్పకూలి పడిపోయాడు. సిబ్బంది హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతదేహాన్ని హనుమకొండలోని ఆయన స్వగృహానికి తరలించారు. డీఈవో మృతితో రెవెన్యూ శాఖలో విషాదఛాయలు నెలకొన్నాయి.




# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

## ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజాదివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదుదారుల నుండి మొత్తం 20 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ,



సంబంధిత పోలీస్ స్టేషన్ ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని పరిష్కరిస్తున్నామని, ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ సంకీర్త్ పేర్కొన్నారు.

# పోలీసుల సంక్షేమానికి మరో ముందడుగు

## జిల్లా పోలీసు కార్యాలయంలో సెలూన్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ సంకీర్త్

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు సిబ్బంది సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సెలూన్‌ను జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రారంభించారు. విధి నిర్వహణలో నిత్యం బిజీగా ఉండే పోలీసు సిబ్బందికి కార్యాలయ పరిసరాల్లోనే ఈ సౌకర్యం అందుబాటులో ఉండడం వల్ల సమయం ఆదా అవుతుందని ఎస్పీ తెలిపారు. పోలీసుల సంక్షేమం మరియు వారి అవసరాలపై జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోందని, భవిష్యత్తులో కూడా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, వెల్ఫేర్ ఆర్ఐ సంతోష్ కుమార్, ఎంటిఓ ఆర్ఐ పూర్ణచందర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కాటారం సబ్ డివిజన్‌లో బెల్ట్ షాపుల ఆగడాలు

## సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇంచార్జ్ రాజబాబు

## చితికిపోతున్న పేద కుటుంబాలు, నిర్వీర్యమవుతున్న యువశక్తి

కాటారం, మే 11, ప్రభాతవార్త



కాటారం సబ్ డివిజన్ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా, ప్రధాన మద్యం దుకాణాల (బ్రాందీ షాపుల) యజమానుల అండదండలతో పల్లెపల్లెనా వెలసిన బెల్ట్ షాపులు సామాన్యుల జీవితాలను ఛిన్నాభిన్నం చేస్తున్నాయి. ఈ అక్రమ దందాను అరికట్టి, తక్షణమే బెల్ట్ షాపులను నిర్మూలించాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇంచార్జ్ ఆర్డీఓ హరికృష్ణకు బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ఇన్ఛార్జ్ మనం రాజబాబు వినతిపత్రం సమర్పించారు. తమ ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవడమే లక్ష్యంగా మద్యం దుకాణదారులు ప్రతి వాడలోనూ ఒక బెల్ట్ షాపు ఉండేలా ప్రోత్సహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయాల్లోనే మద్యం విక్రయించాల్సి ఉండగా, ఈ బెల్ట్ షాపుల ద్వారా 24 గంటల పాటు మద్యాన్ని అందుబాటులో ఉంచుతున్నారు. సదరు బ్రాందీ షాపులకు సంబంధించిన స్టిక్కర్లను మద్యం సీసాలపై అతికించి, అధిక ధరలకు బెల్ట్ షాపు నిర్వాహకులకు విక్రయిస్తున్నారు. వారు తిరిగి సామాన్య ప్రజల వద్ద నుండి అదనపు వసూళ్లకు పాల్పడుతూ దోపిడీ చేస్తున్నారు. మద్యం 24 గంటలు అందుబాటులో ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలు మద్యానికి బానిసలవుతున్నారు. కష్టపడి సంపాదించిన డబ్బునంతా అక్రమ మద్యానికి తగలేయడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తి, నిత్యం కుటుంబాల్లో గొడవలు జరుగుతున్నాయన్నారు. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాల్సిన యువశక్తి నేడు మత్తుకు బానిసై తమ లక్ష్యాలను విస్మరిస్తోందన్నారు. మద్యం మత్తులో రోడ్డు ప్రమాదాలకు గురవుతూ, అల్లర్లకు పాల్పడుతూ తల్లిదండ్రులకు తీరని గర్భశోకాన్ని మిగులుస్తున్నారని అన్నారు. ఇంత జరుగుతున్నా ఎక్సైజ్ మరియు పోలీస్ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్యం మాఫియా గుప్పిట్లో చిక్కిన వ్యవస్థను ప్రక్షాళన చేయాలని, నవ సమాజ నిర్మాణం కోసం అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని వినతిపత్రంలో కోరారు. తక్షణమే స్పందించి బెల్ట్ షాపులను మూసివేయించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# తెలంగాణ ప్రభుత్వ ఐటిఐ అడ్మిషన్ల నోటిఫికేషన్ విడుదల

## దరఖాస్తుల ఆహ్వానం

కాటారం, మే 11, ప్రభాతవార్త

తెలంగాణ ఉపాధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో 202627 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఐటిఐలలో మొదటి దఫా ప్రవేశాల ప్రకటన విడుదలైంది. ఆగస్టు 2026 సెషన్ కోసం ఎన్ సి విటి ప్యాటర్న్ కింద వివిధ ఇంజనీరింగ్ మరియు నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్‌లో శిక్షణ పొందేందుకు అర్హులైన విద్యార్థుల నుండి ఆన్లైన్ దరఖాస్తులు కోరుతున్నట్లు కాటారం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ గైని శ్రీనివాస్ తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తుల ప్రారంభం... 14 052026చివరి తేదీ: 08062026దరఖాస్తు రుసుము: రూ. 100/ సంబంధిత వెబ్‌సైట్నుందు సంప్రదించాలని కోరారు. కాటారం ప్రభుత్వ ఐటిఐలో అందుబాటులో ఉన్న కోర్సులు...జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం ఐటిఐ ప్రిన్సిపాల్ జి. శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం... ఇక్కడ సాధారణ ట్రేడ్స్‌తో పాటు టాటా టెక్నాలజీస్ సహకారంతో అత్యాధునిక అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ ) కోర్సులు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, మెషినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ ఉన్నట్లు తెలిపారు.

**దరఖాస్తుకు కావలసిన పత్రాలు...**

అభ్యర్థులు దరఖాస్తు సమయంలో మొబైల్ నంబర్, మరియు మెయిల్ ఐడి, ఎస్ఎస్ సీ మార్కుల మెమో (స్కాన్ చేసిన కాపీ)స్టడీ సర్టిఫికెట్లు (4 నుండి 10వ తరగతి వరకు), కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్ నంబర్, ఇటీవలి పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో మరియు సంతకం (సెల్ఫీ ఫోటోలు చెల్లవు)అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దరఖాస్తులో పేరు, తండ్రి పేరు, తల్లి పేరు మరియు పుట్టిన తేదీ వివరాలు ఖచ్చితంగా 10వ తరగతి సర్టిఫికెట్‌లో ఉన్న విధంగానే ఉండాలన్నారు. ఆధార్ కార్డులో వివరాలు కూడా అదే విధంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. కావున ఇట్టి అవకాశాన్ని సంబంధిత విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ శ్రీనివాస్ కోరారు.

# మహాదేవపూర్ ఎర్ర చెరువు వద్ద ఉపాధి హామీ పనుల పరిశీలన

## కూలీలకు సౌకర్యాలు కల్పించాలని సర్పంచ్ హసీనాబాను ఆదేశం

మహాదేవపూర్, మే 11, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రమైన మహాదేవపూర్ గ్రామంలోని ఎర్ర చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి హామీ కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పనుల వద్ద కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ముఖ్యంగా తాగునీరు మరియు నీడ సౌకర్యం కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఉపాధి అవకాశాన్ని గ్రామంలోని అర్హులైన కూలీలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. పనులు జరుగుతున్న తీరును, మస్టర్ రోల్స్‌ను ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. కూలీలు నిర్ణీత సమయానికి హాజరై, నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు పూర్తి చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధిలో చెరువుల పునరుద్ధరణ పనులు కీలకమని, నాణ్యతతో కూడిన పనులు చేపట్టాలని వారు పేర్కొన్నారు. ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ సంతోష్‌తో పాటు వార్డు సభ్యులు గడ్డం వెంకట్ స్వామి, చీర్లవంచ చంద్రశేఖర్, మహమ్మద్ బిన్ అలీ, రాములు, గ్రామ పంచాయతీ కార్యదర్శి కల్పన, ప్రవళిక, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# బండి భగీరథను కాపాడుతున్న కాంగ్రెస్ సర్కార్

## కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటై అన్యాయం చేస్తుండ్లు

## బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

## భూపాలపల్లి మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ డిమాండ్

కాటారం, మే 11, ప్రభాతవార్త

మైనర్ బాలికలను అత్యాచారయత్నం చేసిన ఘటనలో బండి భగీరథను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కాపాడే ప్రయత్నం చేస్తోందని జయశంకర్ భూపాలపల్లిజిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్ అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ..బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు, కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడు కావడంతోనే ఈ కేసును నీరుగార్చే



ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఈ కేసు విషయంలో కాంగ్రెస్, బీజేపీలు ఒక్కటై మహిళలకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు అండగా ఉంటామని, రక్షణ కల్పిస్తామంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదేపదే చెప్తున్నారని, మైనర్ బాలిక అత్యాచారయత్నం కేసుపై ఇప్పటి వరకు స్పందించకపోవడం, ఇప్పటి వరకు భగీరథను అరెస్టు చేయకపోవడం చూస్తుంటే అర్థం అవుతోందని, సీఎం మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఇద్దరు కలిసి మైనర్ బాలిక కుటుంబాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని ఆమె ఆరోపించారు. ఈ కేసులో బండి భగీరథను వెంటనే పోలీసులు అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.. భగీరథను అరెస్టు చేయకుంటే బిఆర్ఎస్ పార్టీ తరఫున మహిళలంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గం మహిళా విభాగం ఇంచార్జ్ కేదారి గీత, ఆయా మండలాల మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ వైఖరిపై "రౌండ్‌టేబుల్ సమావేశం"కు ఆహ్వానం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లా కలెక్టర్ వైఖరిపై జిల్లాలో అనేకమంది ప్రజలు, రైతులు, కార్మికులతోపాటు తదితరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృష్ట్యా ఈనెల 12న నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, సీఐటీయు జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్, తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి భూక్యచందునాయక్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బోడ నరేందర్, చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బూడిద గోపి సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ జిల్లాలోని అనేకమంది ప్రజలు, రైతులు, కార్మికులు, ట్రాక్టర్ జెసిపిల యజమానులు, వివిధ డిపార్ట్మెంట్ల ప్రభుత్వ ఉద్యోగులు, భవన నిర్మాణరంగాల కార్మికులు, ట్రాన్స్‌పోర్ట్ లారీడ్రైవర్లు, రైస్ మిల్లుల యజమానులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఆయన మొండివైఖరి వల్ల పేద ప్రజలు నష్టపోతున్నారని, కలెక్టర్ కార్యాలయానికి పనిమీద వచ్చిన ప్రజలను రాజ్ భవన్ వద్ద తనిఖీలు నిర్వహించిన విధంగా నిర్బంధ పోకడలతో వాహనాలు బయటపెట్టించడం, ఎవరిని కలవడం కోసం ఎందుకు పోతున్నావు అని ప్రతి వ్యక్తి సమాచారాన్ని రిజిస్టర్ చేయడం, రాజకీయ పార్టీల, అడ్వకేట్ల వాహనాలకు లోనికి అనుమతి ఇవ్వకపోవడం, ఏసమస్య పరిష్కారం కావాలన్నా అన్ని కలెక్టర్ తానే చూస్తున్న వైఖరి, ఈవైఖరి ప్రజాస్వామిక విలువలకు అలాగే కలెక్టర్ యొక్క టీంవర్క్‌కు ప్రతిఘాతకం అని, నియంతృత్వ పోకడలకు నిదర్శనం లాంటిది తప్ప మరొకటి కాదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గడిలపాలన అంతంచేసి ప్రజాపాలన చేపడుతున్నామని ఆర్భాటంగా ప్రకటిస్తుంటే ప్రభుత్వ వైఖరికి భిన్నంగా జనగామ జిల్లా కలెక్టర్ వ్యవహార శైలి ఉందని, త్యాగాలు పోరాటాలు, ఉద్యమాలతో ఏర్పడిన జనగామ జిల్లాలో ఎంతమాత్రం నియంతృత పోకడలకు తావులేదని, అందుకోసం ఈవిషయాలన్నీ చర్చించడంకోసం, అలాగే మీ అభిప్రాయాలు వెలిబుచ్చడం కోసం నేడు 12(మంగళవారం) ఉదయం 11గంటలకు హైదరాబాద్ రోడ్డులోని విజయ ఫంక్షన్‌హాల్‌లో "రౌండ్ టేబుల్ సమావేశం" ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సమావేశానికి అందరూ తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని వారు ప్రకటన ద్వారా కోరారు.

# రాజకీయ విలువలను మరిచిన పాలకులు

నర్సంపేట, మే 11, ప్రభాతవార్త

రాజకీయ విలువలను విస్మరించి ప్రజా సంక్షేమం పేరుతో అవినీతి అక్రమాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తున్నారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఓంకార్ ఆశయ సాధనతో ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆ దిశలో కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం నర్సంపేట లోని ఓంకార్ భవన్ లో పార్టీ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం పేరుతో హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసి ఆచరణలో హామీలను అమలు చేయకుండా తమ ఇష్టానుసారంగా పాలన కొనసాగిస్తూ అవినీతిని



అక్రమాలను పెంచి పోషిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడుతున్న కనీస అవసరాలు తీరక పేద మధ్యతరగతి ప్రజలు పెరిగిన ధరలతో అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని మరోవైపు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర రాక రైతులు నిండా మునుగుతున్నారని ఇలాంటి పరిస్థితుల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి నీతిగా నిజాయితీగా ప్రజల పక్షాన పోరాడి కష్టజీవుల రాజ్యం కోసం పరితపించి జీవితాన్ని సర్వస్వం ధారపోసి అశువులు బాసిన అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ అడుగుజాడల్లో ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయడమే కష్టజీవుల రాజ్యానికి మార్గం సులువు అవుతుందని అందులో భాగంగానే ఓంకార్ గారి ఆదర్శ లను త్యాగాలను నెమరు వేసుకునేందుకు ఆయన శతజయంతి వార్షికోత్సవ కార్యక్రమాలను సంవత్సరం మొత్తం నిర్వహించినట్లు చివరగా ముగింపు బహిరంగ సభను ఈనెల 12న నర్సంపేట సిటిజన్ క్లబ్ ఆవరణలలో నిర్వహిస్తున్నట్లు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కన్నం వెంకన్న రాష్ట్ర కమిటీ సభ్యులు వంగల రాగసుధ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమోళి ఏఐఎఫ్డిఎస్ జిల్లా అధ్యక్షుడు జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ గోదామును సద్వినియోగం చేసుకోవాలి

చెన్నారావుపేట, మే 11, ప్రభాతవారనత

రైతులు సొసైటీ గోదామును సద్వినియోగం చేసుకోవాలని చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ చింతకింది వంశీ అన్నారు. సోమవారం సొసైటీ పరిధిలో ఉన్న 750 మెట్రిక్ టన్నుల సామర్థం గల గోదామును రైతుల ప్రయోజనార్థం ప్రారంభించారు. సొసైటీ పాలకవర్గం అనుమతితో రైతుల ఇబ్బందులను తొలగించేందుకు గోదామును ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు తమ మక్కజొన్నలను వేసుకోవాలని సూచించారు. మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో చెన్నారావుపేటకొనుగోలు కేంద్రంలో కాంటాలు ఐన మక్కలను గోదాంలో భద్రపరచనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంది కృష్ణ చైతన్య రెడ్డి, సొసైటీ డైరెక్టర్ జంగిలి రాజు, జున్నుతుల మహేందర్ రెడ్డి, సొసైటీ సీఈవో చిట్టె రవి, సొసైటీ సిబ్బంది, రైతులు, పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వారోత్సవాలు

నర్సంపేట, మే 11, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్), నర్సంపేటల విద్యా వారోత్సవాలు తొలి రోజు కార్యక్రమాలను ప్రారంభించారు. వైస్ ప్రిన్సిపాల్ డా. బి. సత్యనారాయణ, అకాడమిక్ కోఆర్డినేటర్ డా. కె. సత్యనారాయణ, ఎస్. కమలాకర్ నేతృత్వంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పెండం లక్ష్మి రామానంద్ విద్యా వారోత్సవాల కార్యాచరణ ప్రణాళికను ఆవిష్కరించారు. ప్రత్యేక బ్రోచర్లు, ఫ్లెక్సీలు విడుదల చేయడంతో పాటు ఆన్‌లైన్ ఈ రిసోర్సులకు సంబంధించిన కంపెండియంను విడుదల చేశారు. వైస్ ప్రిన్సిపాల్ డా.బైరి సత్యనారాయణ అధ్యకత వహించి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి విద్యా వారోత్సవాలు ఎంతో ఉపయోగకరమని, విద్యతో పాటు సామాజిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు మరియు నైతిక విలువలు పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు సమాజ సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యాపకులు, డాఎం. సోమయ్య, డా ఎం. రాంబాబు, ఎం. ఎం. కే. రహీమోద్దీన్, డా.బి. భద్రు, డా రాజీరు,డా సంధ్య, రుద్రాణి, గణేష్, వీరన్న, పీడీ రమేష్,గ్లోరీ, మాధవి,దివ్య, రాకేష్, శ్రీనివాస్ బోధనేతర సిబ్బంది విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## చెన్నారావుపేటలో జనగణన సర్వే ప్రారంభం

చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త

చెన్నారావుపేటలో వార్డుల్లో జనగణన ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా ఇండ్ల జాబితా ప్రక్రియ సోమవారం ప్రారంభమైంది. మే 11, 2026 నుండి జూన్ 9, 2026 వరకు కొనసాగనున్న ఈ కార్యక్రమాన్ని మండల స్టాటిస్టికల్ ఆఫీసర్ రవళి కట్టయ్య పల్లెలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల స్టాటస్టికల్ ఆఫీసర్ రవళి ఆధ్వర్యంలో సర్వే బృందాలు ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలు, నివాస సమాచారాన్ని సేకరించే ప్రక్రియను ప్రారంభించాయి. కార్యక్రమంలో సూపర్వైజర్లు పోలేపెల్లి రవి, కొకొండ రజిని, ఎనీమరేటర్లు పూజారి సురేందర్ గౌడ్, ఇండ్ల సూరయ్య, పూదోట అనిల్, దస్రు రాజేందర్, సత్యపూర్ణిమ,మర్రి రాజు, వీరస్వామి, ఆశా వర్కర్ వసుమతి గ్రామపంచాయతీ, మండలసిబ్బంది పాల్గొన్నారు. ఇండ్ల జాబితా ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రజలు సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు.

## ప్రతిభను వెలికి తీసేందుకే సమ్మర్ క్యాంపు

నర్సంపేట, మే 11, ప్రభాతవారనత

విద్యార్థుల దాగి ఉన్న ప్రతిభను, కళలను వెలికి తీసేందుకు ఈ వేసవి శిక్షణా శిబిరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం లక్ష్మిరామానంద్ అన్నారు. సోమవారం పట్టణంలోని జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో సమ్మర్ క్యాంపు కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ సమ్మర్ క్యాంప్ కార్యక్రమంలో విద్యార్థుల కోసం ఆటపాటలు,క్లాసికల్ డాన్స్,కుట్లు,పెయింటింగ్,యోగా సృజనాత్మక నైపుణ్యాలను పెంపొందించే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.విద్యార్థులు వేసవి సెలవులను సరదాగా,విజ్ఞానదాయకంగా మార్చుకోవడానికి తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ క్యాంపులకు పంపాలని అన్నారు..విద్యార్థులు ఈ ఉచిత వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ హెడ్మాస్టర్ కాంతా రావు,సీనియర్ ఉపాధ్యాయులు అరుణ కుమారి,రాజేష్, పీటీ కందుల సెమీ,రమేష్,మల్లయ్య,వాణి, సురష్ కుమార్,మ్యూజికల్ టీచర్ నాగమణి,తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి



నర్మెట, మే 11 ప్రభాతవార్త :

సమ్మర్ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ మడిపల్లి ఐలయ్య, సర్పంచ్ గోపగోని శ్రీధర్‌గౌడ్ అన్నారు. పిఎం శ్రీ ఆదర్శపాఠశాల ప్రభుత్వం జూనియర్ కళాశాలలో సోమవారం సమ్మర్ క్యాంపులను ప్రారంభించి ఐపిఎఫ్ ప్యానెల్‌ను ఓపెనింగ్‌చేసి కాలేజ్ అడ్మిషన్ బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా హ్యాండ్ బాల్ క్యారమ్స్ లను ప్రారంభించిన వారు మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులలో సృజనాత్మకత వ్యక్తిత్వ వికాసం క్రీడా నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ పుష్పకుమారి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ మల్లేష్, కాంప్లెక్స్ హెచ్ఎం నీలంవేణు, ఏపీ చైర్పర్సన్ రాధిక, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ని కేంద్రమంత్రి పదవినుంచి తొలగించాలి



తరిగొప్పుల, మే 11 ప్రభాతవార్త :

బండి సంజయ్‌ని కేంద్ర మంత్రిపదవి నుండి తొలగించాలని కాంగ్రెస్‌పార్టీ తరిగొప్పుల మండలఅధ్యక్షుడు వగలబోయిన యాదగిరిగౌడ్ అన్నారు. తరిగొప్పుల మండలకేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బండిసంజయ్ కుమారుడు సాయిభగీరథ పై అమ్మాయి వేధింపుకేసులో ఫోక్సో చట్టాన్ని అమలుచేసి నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా కాలేజీలో ర్యాగింగ్‌కు పాల్పడుతూ అడ్డంగా దొరికిపోయి ఇప్పుడు మైనర్ అమ్మాయిల జీవితాలను పాడుచేయడం, ఏం చేసినా కూడా మానాన్న అండదండలు ఉన్నాయని, అధికారం అంటిపెట్టుకొని ఆడింది ఆటగా సాగిస్తున్నారని మండిపడ్డారు. అధికారపు అండతో శాంతి భద్రతలకు విఘాతం సృష్టిస్తున్న బండి సంజయ్‌కుమార్ ని హెచ్చరిస్తూ కేంద్ర మంత్రిపదవి నుండి తొలగించి వెంటనే అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

చెన్నారావుపేట, మే 11, ప్రభాతవారనత

మండలంలోని అమీనాబాద్ గ్రామంలో మిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామానికి చెందిన అమ్మ చిరంజీవి ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. అతనితో చెన్నారావుపేటలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో చదువుకున్న చిన్ననాటి మిత్రులు ఈ ఘటన పట్ల దిబ్బంతిని వ్యక్తం చేశారు తమ వంతు సహాయంగా రూ. 41 వేల 500 ఆర్థిక సహాయాన్ని మృతుడి కుమారుడు సంజయ్, కూతురు అక్షయలకు అందించి మనో ధైర్యాన్ని కల్పించారు. తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు పేర్కొన్నారు. దశదిన కార్యక్రమంలో పాల్గొని మృతుడి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తోటి మిత్రులు వీరమల్ల దిలీప్, మహమ్మద్ అబ్దుల్ వహీద్, హంస రాజు, పిరల్ల ప్రేమ్ చంద్, మరాటి సంపత్, పంబి నరేందర్, గంధం లెనిన్, కేతిడి రాజేందర్, బానోతు రాజు, బానోతు రవి, నాంపల్లి అనిల్, మిత్ర బృందం, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

చెన్నారావుపేట, మే 11, ప్రభాతవార్త

అమీనాబాద్ గ్రామంలో మృతుని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సోమవారం పరామర్శించారు. గ్రామానికి చెందిన అమ్మ చిరంజీవి ఇటీవల గుండెపోటుతో మరణించగా దొంతి గ్రామానికి చేరుకొని అయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి, జిల్లా కార్యదర్శి సర్పంచ్ కంది శ్వేతా క్రిష్ణ చైతన్య రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్, సర్పంచ్లు దార రంజిత్, మైబు సింగ్ రాథోడ్, ఉమా మోహన్ నాయక్ ,విక్రమ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉప సర్పంచ్ బండి హరీష్, ప్రచార కార్యదర్శి మాదారపు చరణ్, గ్రామకాంగ్రెస్ అధ్యక్షుడు రవి నాయక్,దామోదర్, కుమార స్వామి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చూడాలి.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.





**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే11:** ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఓటరు జాబితా మ్యాపింగ్‌ను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ములుగు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పాల్గొన్నారు. రాబోయే 15 రోజుల్లో కనీసం 90 శాతం మ్యాపింగ్ పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి సూచించారు. నిజమైన ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని, రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ వేగవంతం చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి అర్హ ఓటరు పేరు సక్రమంగా మ్యాపింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, ఎలక్షన్ సూపరింటెండెంట్ ఎండి సలీం, డిప్యూటీ తహసిల్దార్ నితీష్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారం వేగవంతం చేయాలి

అధికారులను ఆదేశించిన

జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు ఆదేశం.





ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,మే11:ప్రజావాణిలో అందిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్, ఆర్‌డీఓ వెంకటేష్ ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. మొత్తం 67 దరఖాస్తులు అందగా, వాటిలో పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, భూ సమస్యలు, ఉపాధి తదితర అంశాలకు సంబంధించినవి ఉన్నాయి. దరఖాస్తులను సంబంధిత శాఖలకు పంపించినట్లు కలెక్టర్ తెలిపారు. భూ సమస్యల ఫిర్యాదులను తక్షణమే తహసీల్దార్లకు ఆన్‌లైన్‌లో ఫార్వర్డ్ చేసినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారులు తమ ఫిర్యాదుల స్థితిని రసీదు ద్వారా ఆన్‌లైన్‌లో తెలుసుకోవచ్చున్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డాక్టర్ పీర్ల కృష్ణబాబు ఆధ్వర్యంలో ఘనంగా వాసం నాగరాజు పుట్టినరోజు వేడుకలు







**వెంకటాపురం ప్రభాత వార్త,మే11:**

మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి పలువురికి ఆపన్నహస్తం అందిస్తున్న డాక్టర్ పీర్ల కృష్ణబాబు ఆధ్వర్యంలో ఆదివాసి ముద్దుబిడ్డ వాసం నాగరాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు సామాజిక కార్యకర్తలు, యువకులు పాల్గొని నాగరాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ పీర్ల కృష్ణబాబు మాట్లాడుతూ, మారుమూల ఆదివాసీ ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పతాక స్థాయి కథనాల ద్వారా వెలుగులోకి తీసుకువచ్చిన జర్నలిస్టుగా వాసం నాగరాజు ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. నాగరాజు రాసిన అనేక వార్త కథనాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని సైతం స్పందించేలా చేసి, ఏజెన్సీ ప్రాంత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునే పరిస్థితి తీసుకొచ్చాయని పేర్కొన్నారు. పత్రికా రంగంలో మారుమూల ప్రాంతానికి చెందిన ఆదివాసి బిడ్డ ఉన్నత శిఖరాలకు ఎదగడం ఎంతో సంతోషకరమని తెలిపారు. అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అండగా నిలుస్తామని డాక్టర్ కృష్ణబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా వాసం నాగరాజు మాట్లాడుతూ, సమాజ సేవ కోసం అనుక్షణం పరితపించే డాక్టర్ పీర్ల కృష్ణబాబు వంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఆపదలో ఉన్న అనేక కుటుంబాలకు "నేనున్నాను" అంటూ భరోసా కల్పిస్తూ సేవలు అందిస్తున్న కృష్ణబాబు సేవలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పీర్ల కృష్ణబాబు, కోరం సంతోషకుమార్, పాయం నాగేశ్వరరావు, కోర్స నరసింహ మూర్తి, ఎట్టి బాబురావు, పశువుల సూర్యనారాయణ, గోంది ఆనందరావు, చింత నరసింహారావు, వాసం సుదేశ్ రావు, సిద్ధబోయిన కృష్ణారావు, సిద్ధబోయిన భుజంగరావు, గోంది శేషగిరిరావు, కాక రాంబాబు, కులవన్, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# దోస్త్ అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ

ఎడ్యుకేషన్ వీక్‌ను ఘనంగా నిర్వహించాలి

: జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు.



**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ అడ్మిషన్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సోమవారం ఆవిష్కరించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 11 నుంచి 17 వరకు నిర్వహించే ఎడ్యుకేషన్ వీక్ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. కళాశాలల్లో అడ్మిషన్లు పెంచేందుకు అధ్యాపకులు ప్రత్యేక కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కొప్పుల మల్లేశం మాట్లాడుతూ విద్యార్థుల కోసం పీజీ ఎంట్రన్స్ కోచింగ్, యోగా, లైబ్రరీ డే, పేరెంట్‌టీచర్ మీటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్రెంటిషిప్‌కు ప్రాధాన్యత ఇచ్చే బీకాం (బీఎఫ్ఎస్ఐ) కోర్సును ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించినట్లు వెల్లడించారు. కోర్సులో భాగంగా విద్యార్థులకు స్టైఫండ్‌తో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. బాలయ్య, దోస్త్ కన్వీనర్ డాక్టర్ జైశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడా పోటీలు ప్రారంభం

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ::



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ములుగు డిఎస్పి ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ క్రీడా పోటీలు సోమవారం వెంకటాపూర్ లో ములుగు సిఐ సురేష్ ముఖ్య అతిథిగా వచ్చి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మూడు రోజులపాటు జరగనున్న ఈ పోటీలు జిల్లాలో ఉన్నటువంటి యువత చెడు వ్యసనాల వైపు అదేవిధంగా డ్రగ్స్, ఆల్కహాల్, ఇతరత్రా సంఘ విద్రోహచర్యల వైపు ప్రయాణించకుండా వారి దృష్టిని క్రీడలపై కేంద్రీకరించి క్రీడ ప్రతిభను పాటలపై మళ్లించి తద్వారా వాళ్లకి ఉత్తమమైన క్రీడాకారులుగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో ఈ క్రీడలను మన జిల్లా వ్యాప్తంగా ఈ రోజు ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత, విద్య, హెల్మెట్ యొక్క ఆవశ్యకత సైబర్ క్రైమ్ యొక్క ప్రాముఖ్యత మరియు యాంటీ డ్రగ్ పైన అవగాహన సదస్సులు మొదలైన కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు సిఐ తో పాటు వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు, పోలీస్ సిబ్బంది, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ మామిడి శెట్టి సుగుణ స్వామి, రామప్ప ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మిల్కురి ఐలయ్య, ఉపసర్పంచ్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పసర నాగారంలో అడుగడుగునా లీకేజీలు

**రూట్ మ్యాప్ లేక రోడ్డుపాలవుతున్న తాగునీరు**

**గ్రామంలో తాగునీటి లీకేజీలు తీవ్రరూపం దాల్చాయి**

**అధికారుల నిర్లక్ష్యం, పాలకవర్గం చేతగానితనం?**

**వేల లీటర్ల మంచినీరు వృథాగా జాతీయ రహదారి పాలాయే**





**గోవిందరావుపేట ప్రభాతవార్త** ఫోటో సాక్షిగా దుస్థితి సోమవారం ఉదయం 6:53 గంటలకు పసర నాగారం163 జాతీయ రహదారి పక్కన(11)వ వార్డు కర్షక్ సీడ్ మిల్ ప్రదేశంలో తీసిన ఈ చిత్రమే ఇక్కడి దుస్థితికి నిదర్శనం. పైప్‌లైన్ లీకై తాగునీరు జాతీయ రహదారిపై వరదలాగా వస్తుంది. జి.పి.ఎస్. లొకేషన్ ప్రకారం 55ష్ట+57, పసర, తెలంగాణ 506347 వద్ద ఈ లీకేజీ గుర్తించబడింది. గత నెల రోజులుగా ఇదే పరిస్థితి ఉన్నా పట్టించు కున్న నాథుడే లేడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గేట్ వాల్స్ జాడే లేదు గ్రామంలో(14) వార్డులలో తాగునీటి గేట్ వాల్స్, ప్రధాన పైప్‌లైన్లు ఎక్కడున్నాయో,పంచాయతీ సిబ్బందికే తెలియదు. రూట్ మ్యాప్ కార్యాలయంలో ఉంచాలని గ్రామసభలలో, 2018 నుండి నేటి వరకు పలుమార్లు డిమాండ్ చేసినా ఆ రోజుకే పరిమితమైందని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో చిన్న లీకేజీ అయినా నీళ్లు ఆపడానికి ఎక్కడ తవ్వాలో తెలియక సిబ్బంది చేతులెత్తేస్తున్నారు."లీకేజీ అయితే గేట్ వాల్ బంద్ చేయాలి. కానీ అది ఎక్కడ ఉందో మాకే తెలియదు. రూట్ మ్యాప్ అడిగితే పాత రికార్డుల్లో వెతకాలి అంటారు.జాతీయరహదారిపై ఏరులై పారుతున్న నీరు జాతీయ రహదారి పక్కన లీకేజీతో నిత్యం నీరు నెల రోజులుగా వృథాగా పారుతోంది. ఒకవైపు గ్రామంలో మహిళలు గుక్కెడు నీటి కోసం బిందెలతో కుళాయిల వద్ద పడిగాపులు పడుతుంటే, మరోవైపు ఇలా లీకేజీలతో నీరు దీనివల్ల రోడ్లు కూడా గుంతలమయమై ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. పాలకవర్గం వచ్చినా మారని తీరు పాలకవర్గం బాధ్యతలు చేపట్టి" సుమారుగా ఐదు నెలలు గడుస్తున్నా!!! అభివృద్ధి శూన్యమే. గ్రామసభల్లో ప్రజలు లేవనెత్తిన తాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేకపోతున్నారు. గత నెల ఏప్రిల్ నెల 30వ తేదీన గ్రామ సభలో తాగునీరు గురించి గ్రామ ప్రజలు గ్రామ సభలో దృష్టికి తీసుకురాగా,పోచమ్మ చింత పరిధిలో ఉన్న బోర్ గత నెలలుగా మోటర్ కాలిపోయిందని రిపేర్ చేయడం జరుగుతుందని, అలాగే గుండ్ల వాగు బ్రిడ్జి సమీపంలో ఉన్న మోటర్ పూర్తి స్థాయిలో కాలిపోయిందని మరమ్మతులు చేపడతామని ఎండాకాలం గ్రామ ప్రజలకు ఎలాంటి త్రాగునీరు సమస్య లేకుండా చూస్తామని నూతన పాలకవర్గం గ్రామ సభలో అన్నారు. అయినా కానీ నేటి వరకు కూడా బోరు మోటర్లు మరమ్మతులు చేయకుండా గ్రామ ప్రజలు తాగు నీరుకు నానా ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. "గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికులు జీతాలు నాలుగు నెలలుగా ఇవ్వలేదని, జీతాల కోసం అడిగిన వారి మీద పాలకవర్గం దురుసుగా మాట్లాడుతున్నారని విశ్వనీయ సమాచారం.!!! అలాగే ఎన్నికలప్పుడు ఓట్ల కోసం వచ్చారు. ఇప్పుడు సమస్య చెబితే మొఖం చాటేస్తున్నారు. రూట్ మ్యాప్ పెట్టడానికి కూడా దిక్కు లేదు" అని గ్రామ యువకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డిమాండ్ చేస్తున్న గ్రామస్థులు వెంటనే పసర గ్రామ తాగునీటి పైప్‌లైన్ రూట్ మ్యాప్‌ను తయారు చేసి పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించాలిని, ఫోటోలో కనిపిస్తున్న లీకేజీతో పాటు గ్రామంలోని అన్ని లీకేజీలకు శాశ్వత మరమ్మతులు చేయాలని,గేట్ వాల్స్‌కు మార్కింగ్ వేసి, సిబ్బందికి అవగాహన కల్పించాలిని, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ ద్వారా చరవాణి లో సమాచారం తెలుపుదామని, వివరణ అడుగుదామని, అంటే చరవాణి కీ సమాధానం ఇవ్వడం లేదు. కావున ఆర్డబ్ల్యూఎస్ జిల్లా అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళనకు దిగుతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

## మంగపేట యువజన కాంగ్రెస్ కమిటీని ప్రకటించిన జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్

**మంగపేట మే11, ప్రభాతవార్త.**

మంగపేట మండల యువజన కాంగ్రెస్ కమిటీ ని సోమవారం ప్రకటించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోకన్న ఆదేశాల మేరకు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ రథసారధి జక్కిడి శివ చరణ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజా సూర్య భాయ్, సూచనల మేరకు సోమవారం మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద యువజన కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి సూచనలతో యువజన కాంగ్రెస్ మండల పూర్తి కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మంగపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు. బడిశా ఆదినారాయణ మండల గౌరవ అధ్యక్షులు. కుర్సం రమేష్ ..కస్పముకున్నద.. మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు. నూతనకంటి రాజు. గద్దల సాయిబాబా.మండల



ఉపాధ్యక్షులు. కందాల దివాకర్ రెడ్డి, మల్యాల నరేష్. సయ్యద్ కాలీద్. మండల ప్రధాన కార్యదర్శులుగా బిలపాటి నరేష్. పాయం సతీష్.. మండల కార్యదర్శులు ్నమచెర్ల నరహరి, పిట్టా నాగేంద్రబాబు, కొమ్మురబోయిన మల్లేష్ మండల ప్రచార కార్యదర్శులుగా మూగల చంటి, మాటూరి అభిరామ్. సహాయ కార్య దర్శులుగా కొండా మధు, దూద్దిగాని సంబ శివారావు మోడెమ్ శివ శంకర్, బోడ సతీష్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా భూక్యా కుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా నూతన మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బడిశా ఆదినారాయణ ను యువజన కాంగ్రెస్ నాయకులందరు శాలువా తో సత్కరించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నాపైన నమ్మకం తో ఈ బాధ్యత ను నాకు అప్పగించిన మంత్రి సీతక్క కి, జిల్లా అధ్యక్షులు అశోకన్నాకి, రాష్ట్ర అధ్యక్షులు శివచరణ్ రెడ్డికి, రాష్ట్ర సెక్రటరీ యువనేత సూర్యన్న కి అదేవిధంగా జిల్లా యువజన కాంగ్రెస్ రధ సారథి ఇస్సార్ అన్నకి, నియోజకవర్గ అధ్యక్షులు సుమన్ రెడ్డి కి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేస్తూ మంగపేట మండలం లో సీనియర్ నాయకుల తోడ్పాటు తీసుకొని జిల్లా అధ్యక్షులు ఇస్సారన్న సూచనలతో ఊరురా అన్ని గ్రామలలో యువజన కాంగ్రెస్ గ్రామ కమిటీ వేసి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతుగా కృషి చేస్తాను అని తెలియజేసారు ఈ కార్యక్రమం లో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ యువజన నాయకులు పాల్గొన్నారు.

## విద్యా వారోత్సవం

**ప్రభాత వార్త వాజేడు**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యా వారోత్సవాలు ప్రజా ప్రతినిధులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల భాగస్వామ్యంతో ఈ 11/05/2026 నుండి17/05/2026 వరకు నిర్వహించనున్న ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం ప్రాంగణం తరగతి గదులు ప్రయోగశాలలు మరియు టాయిలెట్లు శుభ్రపరచడం జరిగింది తదనంతరం మండల విద్యా వనరుల కేంద్రం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులచే సమావేశము ఏర్పాటు చేసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని సూచించడం జరిగినది ఈ ఏడు రోజుల రోజువారి కార్యక్రమ డాక్యుమెంటేషన్ తయారుచేసి సమర్పించాలని సూచించడం జరిగినది అలాగే 13/05/2026 నాడు జిల్లాస్థాయిలో సర్పంచులు మరియు ప్రజా ప్రతినిధుల తో వర్క్ షాప్ ఉంటుందని తెలియపరచ నైనది ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోదే బోయిన స్వరూప గారు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు మరియు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఏటూరునాగారం వార్త

### పోలీసుల ఆధ్వర్యంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**ములుగు జిల్లా డీఎస్పీ రవీందర్**



**గోవిందరావుపేట, ప్రభాతవారనత** యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించి వారిని సన్మార్గంలో నడిపించడమే లక్ష్యంగా,పసర పోలీస్ శాఖ మండల స్థాయి వాలీబాల్ పోటీలకు శ్రీకారం చుట్టింది. సోమవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ప్రాథమిక పాఠశాలలో, మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ క్రీడలను ములుగు జిల్లా డిఎస్పి రవీందర్ ప్రారంభించారు.ఈ నెల 6, 7, 8 తేదీలలో క్రీడాకారుల జట్ల నమోదు ప్రక్రియ నిర్వహించగా, నేడు 11వ తేదీన టోర్నమెంట్‌కు శ్రీకారం చుట్టారు. పోటీలు 12 మరియు 13 తేదీల్లో కొనసాగనున్నట్లు డీఎస్పీ రవీందర్ తెలిపారు. జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పసర సీ.ఐ.దయాకర్ పర్యవేక్షణలో ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ మాట్లాడుతూ, యువతకు తమ ప్రతిభను చాటుకునేందుకు ఇది మంచి వేదిక అని పేర్కొన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, జట్టు భావన, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల వైపు ఆకర్షితులు కావాలని సూచించారు.ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తాగునీరు మరియు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన మొదటి రెండు జట్లకు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం, పోలీస్ శాఖతో ప్రజల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ జోగనాయక్.,మండల అధ్యక్షుడు వేంకట కృష్ణ. ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి.,ఎం. ఈ. ఓ. జి.దివాకర్. ఉప సర్పంచ్ శ్రీకాంత్, మచ్చాపూర్ సర్పంచ్ జంపాల ప్రభాకర్, రంగాపూర్ ఉపసర్పంచ్ బలుగూరి శ్రీనివాస్, ములుగు జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ ఆదినారాయణ, పిటీలు కృష్ణ, దాసరి శీను,స్థానిక పోలీస్ సిబ్బంది,క్రీడాకారులు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ఆపదలో అండగా నిలిచిన తోటి మిత్రులకు పలువురి అభినందనలు**



**ప్రభాత వార్త ఏటూర్ నాగారం మే ll:** స్థానిక జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో 2003 విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించినటువంటి మిత్ర బృందం తోటి మిత్రుడైన పానెం సత్యనారాయణ ఇటీవలే అనారోగ్యానికి గురై మృతి చెందగా సోమవారం నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి తోటి మిత్రులు హాజరై సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సత్యనారాయణ మృతి తీరని లోటు అని భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని కోరుతూ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం మిత్ర బృందం అందరూ కలిసి 30 వేల రూపాయల ఆర్థిక సహాయం, 5000 రూపాయలు నగదు 25 వేల రూపాయలు సత్యనారాయణ కూతురు పేరు మీద ఫిక్స్ డిపాజిట్ బాండును వారి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహ బంధాన్ని అభినందించారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**కమలాపూర్: ప్రభాతవార్త.**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కమలాపూర్ మండలం గూడూరు గ్రామ రైతు వేదికలో సోమవారం రైతుల కోసం అవగాహన సదస్సు జరిగింది. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ రైతులు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. మట్టి పరీక్ష ఆధారంగా ఎరువులు వాడాలని, పంట మార్పిడి పాటించడం, సేంద్రీయ వ్యవసాయం చేయడం వల్ల నేల సారం పెరిగి దిగుబడి, ఆదాయం పెరుగుతాయని తెలిపారు. మార్కెట్‌లో గిరాకీ ఉన్న పంటలు పండించాలని, నీటిని ఆదా చేసి భావితరాలకు అందించాలని కోరారు. పశువైద్య శాస్త్రవేత్త డాక్టర్ పావని మాట్లాడుతూ పశువుల పెంపకం రైతులకు అదనపు ఆదాయ మార్గమని అన్నారు. పశువులకు సమతుల్య మేత, పరిశుభ్రమైన షెడ్లు, సకాలంలో టీకాలు వేయడం వల్ల వ్యాధులు



రాకుండా చూసుకోవచ్చని సూచించారు. పశువుల పేడను సేంద్రీయ ఎరువుగా వాడితే పంటకు మేలు, రైతుకు లాభం అని వివరించారు. వ్యవసాయం, పశుపోషణ రెండింటినీ కలిపి చేసుకుంటే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకుంటారని శాస్త్రవేత్తలు అభిప్రాయపడ్డారు. ఇట్టి కార్యక్రమంలో ఏఈఓ ప్రశాంత్, సర్పంచ్ వనజ కళాధర్, ఉప సర్పంచ్ మమత నాగరాజు, ఆయిల్ ఫెడ్ అధికారులు శంకర్, ప్రభావతి, రైతులు తదితరులు పాల్గొన్నారు

## నాలుగేళ్లుగా అసంపూర్తిగా మాదన్నపేట పంచాయతీ భవనం

**కిరాయి భవనంలో కొనసాగుతున్న పాలన కలెక్టర్‌కు వినతి**

**కమలాపూర్: ప్రభాతవార్త.**

కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామపంచాయతీకి కొత్త భవనం మొదలై నాలుగేళ్లు గడిచినా ఇంకా పూర్తి కాకపోవడంతో గ్రామ పాలకవర్గం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. సమస్య పరిష్కారం కోసం సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. నాలుగేళ్ల క్రితం మంజూరైన పంచాయతీ భవన నిర్మాణ పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ మధ్యలోనే వదిలేశారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు కూడా పట్టించుకోకపోవడంతో భవనం అసంపూర్తిగా మిగిలిపోయిందని వాపోతున్నారు. దీంతో గ్రామ పాలన ఇంకా కిరాయి భవనంలోనే కొనసాగుతోంది. కేవలం ఒకే ఒక్క గదిలో, కనీస వసతులు లేకుండా పాలన సాగిస్తుండటంతో ప్రజలు, సర్పంచ్, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పుడు కిరాయి ఇచ్చిన యజమాని కూడా వెంటనే ఖాళీ చేయాలని ఒత్తిడి తెస్తున్నారని గ్రామ పాలకవర్గం తెలిపింది. "కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? అధికారుల అలసత్వమా? దీనికి బాధ్యులు ఎవరు? ఇంకా ఎన్ని రోజులు ఈ దుస్థితి కొనసాగుతుంది?" అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే స్పందించి అసంపూర్తిగా ఉన్న పంచాయతీ భవనాన్ని పూర్తి చేయించకపోతే, పందిరి కింద పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేసి నిరసన తెలపక తప్పదని గ్రామ పాలకవర్గం హెచ్చరించింది.

## డ్రైనేజీలు దాటి.... పాత్ వేలపై దందా?

**! నడిరోడ్డుపై ఆగడాలు! వారికి ఎందుకీ అం? జంక్షన్ మూలమలుపుల్లో తోపుడు బండ్లు**

**( పరకాల ప్రభాత వార్త**

పరకాలలో మూడు ప్రభుత్వ శాఖల కళ్ళముందే జరుగుతున్న తతంగం ఇది. ఏదో పట్టణంలోని వీధి సందులలో కాదు పరకాల కేంద్రంగా హన్మకొండ, హుజరాబాద్, అంబాల, భూపాలపల్లి, ములుగు ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారులపై కొనసాగుతున్న తంతు ఇది. డ్రైనేజీలు దాటి.... పాత్ వేలపై దందా కొనసాగిస్తున్నారు. అది కూడా తోపుడు బండ్ల పేరా దర్జాగా గుడారాలే ఏర్పాటు చేసుకుని నడిరోడ్డుపై నిర్వహిస్తున్న తోపుడు బండ్ల వారి ఆగడాలు. జంక్షన్ ఏర్పాటు చేయాల్సిన బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద ఇంతటి ఆరాచకాలు జరుగుతున్నా వారికే అధికారులు అండగా ఉంటున్నారనే అనేక ఆరోపణలు ఉన్నాయి. షాపులవారు వేలాది రూపాయలు చెల్లించుకుంటూ వ్యాపారం పెట్టుకుంటే, ఎలాంటి అద్దె చెల్లించకుండా దర్జాగా పాత్ వేలను కబ్జా చేసుకుని విచ్చలవిడిగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. కాగా అధికారులు ఏం చేస్తున్నారని ప్రజలు,




ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. ప్రధానంగా పురపాలకులు, ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంటూ ఆ రహదారులలో తోపుడు బండ్లు కారణంగా పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. అయినా పోలీసు కూడా నిమ్మకుండి పోవడం వెనుక పలు అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పురపాలకులు, ఆర్ అండ్ బి, పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపడితే తప్ప ఇరుకు రోడ్లు విశాలం కాదని పరకాల పూర్వజనులు వాపోతున్నారు. ప్రస్తుతం జనం కూడా అదే కోరుతున్నారు. కాగా ఆయా శాఖల అధికారులు సంయుక్తంగా స్పందించి సమస్య సానుకూలంగా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ని బర్తరఫ్ చేయాలి

**బండి సంజయ్ కొడుకుకు ఒక న్యాయం.. సామాన్యులకు ఒక న్యాయమా?కమిషనరేట్ ని ముట్టడించిన బి.ఆర్.ఎస్.వి నాయకులు**

**ఏప్రిల్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

బీఆర్ఎస్వీ కాకతీయ యూనివర్సిటీ అధ్యక్షులు బైరపాక ప్రశాంత్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ కమిషనరేట్ ను విద్యార్థి నాయకులు ముట్టడించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దాస్యం విజయ భాస్కర్.. మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్ బాలికపై ఇంతటి అఘాయిత్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి, నరేంద్ర మోడీ ప్రభుత్వానికి కనిపించకపోవడం సిగ్గుమాలిన చర్య అని, ఈ కేసును పక్కదారి పట్టించే కుట్ర జరుగుతుందని వారన్నారు. లైంగిక దాడికి పాల్పడిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోకుండా, మైనర్ బాలిక కుటుంబ సభ్యులను వేధించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలి అని అన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పదవి నుండి బండి సంజయ్ ను తక్షణమే బర్తరఫ్ చేయాలి, బాధితురాలికి సరైన న్యాయం చేయడమే కాకుండా.. వారి కుటుంబానికి రక్షణ కల్పించాలి అని దాస్యం విజయ్ భాస్కర్ అన్నారు. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన బండి సంజయ్ కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్న రేవంత్ రెడ్డికి కొంచెమైనా సిగ్గుండాలి అని అన్నారు. బండి సంజయ్ కొడుకుకు ఒక న్యాయం.. సామాన్యులకు ఒక న్యాయమా? రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బండి భగీరథను అరెస్ట్ చేసి, బాధిత మైనర్ బాలికకు న్యాయం చేయాలి లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర్ల మనోజ్ కుమార్, యూనివర్సిటీ ఇంచార్జ్ జెట్టి రాజేందర్, రాష్ట్ర నాయకులు కలకోట్ల సుమన్, రావుల కొలన నరేందర్, ప బ్బోజు శ్రీకాంత్ చారి, సందీప్ యాదవ్, చిర్ర మహేష్ గౌడ్, చిర్ర ప్రకాష్ గౌడ్, స్నేహిత్, వినీల్ రావు, ఇస్మాయిల్, భార్గవ్, ఆదిత్య , అభినవ్ 47 వ డివిజన్ అధ్యక్షుడు జగ్గు తదితరులు పాల్గొన్నారు.







## పి ఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ బాలికలులో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



**ధర్మసాగర్, మే 11 (ప్రభాతవార్త):**

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని పి ఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాలలోలో విద్యార్థుల వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే లక్ష్యంతో 15 రోజుల సమ్మర్ క్యాంపును సోమవారం ఘనంగా ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయులు వెంగళ మురళి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపీడీవో అనిల్ కుమార్, మండల విద్యాధికారి రామ్ దాన్, గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా హాజరై సమ్మర్ క్యాంపు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు వేసవి సెలవులను వృథా చేయకుండా తమ ఆసక్తులకు అనుగుణంగా వివిధ ఆక్టివిటీలను ఎంపిక చేసుకుని నేర్చుకోవాలని సూచించారు. నీతి కథలు, చరిత్ర పుస్తకాలు, భారతదేశ గొప్ప నాయకుల జీవిత చరిత్రలు చదివే అలవాటు పెంపొందించుకోవాలని తెలిపారు. అలాగే విద్యార్థులు మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించి సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి సారించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భావితరాలను క్రమశిక్షణతో తీర్చిదిద్దే లక్ష్యంతో ఇలాంటి సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తోందని, విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొంతం కొమరమ్మ, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వార్డు సభ్యుడు సాంబరాజు ప్రేమ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాంకుడోత్ తండాలో అగ్నిప్రమాద గడ్డివాములు, గుడిసె దగ్ధం



**రాయపర్తి మే ప్రభాత వార్త 11**

రాయపర్తి మండలంలోని వాంకుడోత్ తండాలో సోమవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గుర్తు తెలియని వ్యక్తి నిప్పంటించినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనలో ధారావత్ శ్రీను కు చెందిన రెండు గడ్డివాములతో పాటు ఒక గుడిసె పూర్తిగా అగ్నికి ఆహుతైంది. మంటలు ఎగసిపడుతుండటాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకునేలోపే గడ్డివాములు, గుడిసె పూర్తిగా దగ్ధమయ్యాయి. దీంతో బాధిత కుటుంబం తీవ్ర నష్టపోయింది. ఘటనతో తండాలో ఆందోళన నెలకొంది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకొని ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. పోలీసులు ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు ప్రారంభం

**వర్ధన్నపేట/మే 11 ప్రభాత వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాలు సోమవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. పోశయ్య అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట మున్సిపల్ చైర్మన్ శ్రీ పాలకుర్తి సారంగపాణి హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం సరస్వతి దేవి చిత్ర పటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తున్న దాతలను, ప్రజా ప్రతినిధులను ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గౌరవపూర్వకగా ఆహ్వానించారు. కళాశాల అభివృద్ధికి సహకరించాలి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. పోశ(ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. పోశయ్య మాట్లాడుతూ.. కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు.




స్థానిక దాతల సహకారంతో కళాశాలలో పలు వసతులు ఏర్పాటు చేశామని పేర్కొంటూ, భవిష్యత్తులో కళాశాల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని ప్రజా ప్రతినిధులను కోరారు. అనంతరం మున్సిపల్ ఛైర్మన్ పాలకుర్తి సారంగపాణి మాట్లాడుతూ పరిమిత వసతులు ఉన్నప్పటికీ జాతీయ, అంతర్జాతీయ స్థాయి సదస్సులు నిర్వహిస్తున్న కళాశాల సిబ్బంది కృషిని కొనియాడారు. రానున్న విద్య సంవత్సరం వర్షాకాలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న బురద సమస్యను పరిష్కరించేందుకు కళాశాల ప్రాంగణంలో కంకర చిప్స్ వేయిస్తామని హామీ ఇచ్చారు. కళాశాల సొంత భవన నిర్మాణానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని , 202627 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లు పెంచేందుకు ప్రతి వార్డు సభ్యుడు, ప్రజా ప్రతినిధి కనీసం ఐదుగురు విద్యార్థులను కళాశాలలో చేర్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ వారోత్సవాల సందర్భంగా నిర్వహించబోయే వివిధ కార్యక్రమాలను కోఆర్డినేటర్ డాక్టర్ జి. రజిత వివరించారు. అనంతరం ముఖ్య అతిథులను కళాశాల తరపున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్ పర్సన్ శిభారాణి రాజేందర్, కౌన్సిలర్స్ ఎం. దేవేందర్, పాపారావు, వాణి కుమారస్వామి ,కమ్లి ఖీమా నాయక్ , రైతు వేదిక సభ్యులు రామ్ రెడ్డి, రజిత, కోఆర్డినేటర్ డాక్టర్ బి. విష్ణుకుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. రాజు, అధ్యాపకులు డాక్టర్ ఏ. మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ఎన్. శ్రీనివాస్, డాక్టర్ సిహెచ్. స్నేహలతారెడ్డి, డాక్టర్ వి. సంపత్ రెడ్డి, డాక్టర్ బి. శ్వేత, డాక్టర్ కె. జోష్న, నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.




## వేలేరు మండలం గౌడ సంఘం కమిటీ ఎన్నిక

**వరంగల్ మే 11 ప్రభాతవార్త**



వేలేరు మండలం గౌడ సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. మండలం గౌడ సంఘం పెద్దమనుషులు ఎన్నికల అధికారిగా వ్యవహరించి ఎన్నికలు నిర్వహించారు. నూతన సంఘం అధ్యక్షులుగా గడ్డం వీరయ్య, ఉపాధ్యక్షులు సారా సుమన్,, కార్యదర్శి బొల్లికొండ రాజు, కోశాధికారి దొనికిల శ్రీనివాస్, డైరెక్టర్ గడ్డం రమేష్, ప్రధాన కార్యదర్శి, సార సతీష్, కమిటీ సభ్యులుగా ముంజ వెంకటేష్, కత్తి రమేష్, మాడుగురు శీను, సట్ల వినయ్ లు నియమించడం జరిగింది. సంఘం సభ్యులు మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించిన నాయకులకు పెద్దనుషులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో కులం అభివృద్ధికి కృషి చేస్తామని రాజకీయంగా సామాజికంగా ఎదగటానికి పాటు పాడుతామని ఈ సందర్భంగా తెలియజేసారు.

## పెండ్లి బరాత్‌లో యువకుడిపై దాడి కేసు నమోదు చేసిన పోలీసులు

**గీసుగొండ ప్రభాతవార్త**

మొగిల్చర్ల గ్రామనివాసి పోలేపాక శివ, తండ్రి: రాజు, గీసుగొండ మండలం. ఫిర్యాదు మేరకు తేదీ 09052026 న మొగిలిచర్ల గ్రామంలో పోలేపాక శివకు వరుసకు అత్త అయిన నర్మెట నవ్యఖి వివాహం జరిగింది. అదే రోజు సాయంత్రం పెళ్లి బరాత్ లో పెళ్లికొడుకు స్నేహితులు బాణాసంచా కాలుస్తుండగా ఫిర్యాదుదారు పోలేపాక శివ అక్కడ కరెంటు వైర్లు ఉన్నవి కావున బాణాసంచా కాల్చవద్దని చెప్పాడు. అనంతరం పెళ్లి బరాత్ ముగిసిన తర్వాత పెళ్లికొడుకు, అతని స్నేహితులు కలిసి ఫిర్యాదుదారుడిపై దాడి చేసి, నానా బూతులు తిడుతూ విచక్షణారహితంగా కొట్టడంతో పోలేపాక శివకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం, ఈ రోజు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడమైనదని గీసుగొండ ఇన్స్పెక్టర్ డి.విశ్వేశ్వర్ తెలిపారు.

## సీఐటీయు ఆధ్వర్యంలో కార్మిక వ్యతిరేక కోడ్‌ప్రతులు దగ్ధం

**ఎడ్యుకేషన్ కేయూ, మే 11 ప్రభాతవార్త :**

నాలుగు కార్మిక లేబర్‌కోడ్ దేశకార్మిక వర్గానికి మరణగంట అని, తక్షణమే వాటిని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఆల్ యూనివర్సిటీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మెట్టు రవి అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కోడ్‌ల నిబంధనలను నోటిఫై చేసిన నేపథ్యంలో సోమవారం సీఐటీయూ కాకతీయ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ మొదటి గేటు ముందు గెజిట్ ప్రతులను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి, లేబర్ కోడులను రద్దు చేయాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి, సిఐటియు జిందాబాద్, అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో సిఐటియు కాకతీయ యూనివర్సిటీ నాయకులు కచ్చకాయల చిరంజీవి, దేశిని రవికుమార్, శోభన్‌కుమార్, రణధీర్, శ్రీనివాస్, లక్ష్మి, సందీప్, మధు, రంజిత్, రాణి పాల్గొన్నారు.



## విద్యా వారోత్సవాల్లో పాల్గొనే వాహనం ప్రారంభించిన రిజిస్ట్రార్

**ఎడ్యుకేషన్ కేయూ, మే 11 ప్రభాతవార్త :**




ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా హైదరాబాద్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో నిర్వహించనున్న విద్యా వారోత్సవాల్లో పాల్గొనే కాకతీయ విశ్వవిద్యాలయం ప్రదర్శన స్టాల్ కోసం వెళ్లే విద్యా కళాశాల, ఇంజినీరింగ్ కళాశాల, సెరికల్చర్ విభాగం విద్యార్థులు సిబ్బందితో కూడిన బస్సును రిజిస్ట్రార్ ఆచార్య వి.రాంచంద్రం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విశ్వవిద్యాలయం ప్రదర్శనను ప్రభావవంతంగా, ఆకర్షణీయంగా నిర్వహించాలని సూచించారు. ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ ఆచార్య వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ, వారం రోజుల పాటు జరిగే విద్యా వరోత్సవాల్లో కాకతీయ విశ్వవిద్యాలయం భారీ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించనుందని తెలిపారు. బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు మరియు విద్యార్థులు చురుకుగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. రమణ, విద్యా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నల్లాని శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మెగా జాబ్‌డ్రైవ్ పోస్టర్ ఆవిష్కరణ

**ఎడ్యుకేషన్ కేయూ, మే 11 ప్రభాతవార్త :**

కాకతీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ఉపాధి అవకాశాల విస్తరణకు మరో ముందడుగు పడింది. నేడు నిర్వహించనున్న మెగా జాబ్ డ్రైవ్ పోస్టర్‌ను కే.యూ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డా. చిర్రరాజు గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయం కృషి చేస్తోందన్నారు. ఈ జాబ్ డ్రైవ్‌లో 24/7 జాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్, బజాజ్ ఫైనాన్స్, క్యూన్ కార్పొరేషన్ సహా సుమారు 12 ప్రముఖ కంపెనీలు పాల్గొంటున్నాయి. డిగ్రీ, బీటెక్ పూర్తి చేసిన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నేడు ఉదయం 10గంటలకు కే.యూ క్యాంపస్ కామర్స్ సెమినార్ హాల్‌లో జాబ్ డ్రైవ్ నిర్వహించబడనుంది. ప్రిన్సిపల్ ఆచార్య నరసింహ చారి, డీన్ ఆచార్య ఇస్తారు, వైస్ ప్రిన్సిపల్ డా. మమత, మేజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మే 11 నుండి 17 వరకు ప్రత్యేక విద్యా వారోత్సవాల నిర్వహణ

**గీసుగొండ ప్రభాతవార్త**



గీసుగొండ మండలంలోని వంచనగిరి ఆదర్శ పాఠశాలలో మే 11 నుండి 17 వరకు ప్రత్యేక విద్యా వారోత్సవాల కార్యక్రమం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అందులో భాగంగా 11.5.26 నుండి 25 5 2026 వరకు 6 వ తరగతి నుండి 9 వరకు విద్యార్థినీ ,విద్యార్థులు "నాన్ అకాడమిక్ "విషయాలలో ముఖ్యంగా కంప్యూటర్ ఎడ్యుకేషన్ కోడింగ్, డాన్సింగ్. పెయింటింగ్. స్పోర్ట్స్,యోగా, మార్షల్ ఆర్ట్స్ విషయాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుంది ఈ శిక్షణా శిబిరాన్ని గీసుగొండ ఎమ్మార్వో రయాజుద్దీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రవీందర్ పాఠశాల ప్రిన్సిపాల్ మేడం సునీత మండలములోని అన్ని హైస్కూల్ల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ ప్రభుత్వం ఈ శిక్షణా శిబిరాన్ని అందరికీ నాణ్యమైన విద్యను దానితోపాటు కోకరికులర్ ఆక్టివిటీస్ ని పెంపొందింప చేయాలనే దృఢ సంకల్పంతో ప్రవేశపెట్టింది. ఈ సమ్మర్ క్యాంపుకు ప్రత్యేక నిధులు ఇచ్చి ప్రత్యేక నిపుణుల చేత శిక్షణ ఇప్పిస్తున్నది కావున విద్యార్థినీ విద్యార్థులందరూ సద్వినియోగ పరుచుకోవాలని అన్ని గ్రామాల విద్యార్థులు పాల్గొనేటట్లు చేస్తానని ఎంఆర్ఓ తెలియపరిచారు.

## స్టాల్స్‌ను సందర్శించిన ఆచార్య కూరపాటి వెంకటనారాయణ

**ఎడ్యుకేషన్ కేయూ, మే 11 ప్రభాతవార్త :**



తెలుగు అకాడమీ చైర్మన్ ఆచార్య కె.వెంకటనారాయణ సోమవారం హైదరాబాద్‌లోని లాల్‌బహదూర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన కాకతీయ విశ్వవిద్యాలయ స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టాల్‌లో ప్రదర్శించిన వివిధ విద్యా, పరిశోధనా ప్రదర్శనలను ఆయన ఆసక్తిగా పరిశీలించి అభినందించారు. ముఖ్యంగా సిరికల్చర్ ఎడ్యుకేషన్ కళాశాలల ప్రదర్శనలు ఆయనను విశేషంగా ఆకట్టుకున్నాయి. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలలో మరింత ప్రోత్సాహం, భాగస్వామ్యం అందించేందుకు సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు.

# కలెక్టర్‌ను కలవడం ఈజీనే...!

**రశీదుకోసం మాత్రం గంటలపాటు నిరీక్షణ తప్పదు..!!**

**- నత్తనడక ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ**

**- ప్రజావాణిలో ఫిర్యాదు దారుల ఇబ్బందులు**





ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా కలెక్టరేట్‌లో ప్రతీ సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సమస్యలను వినేందుకు కలెక్టర్‌ను కలిసే ప్రక్రియ తక్కువ సమయంలో పూర్తవుతున్నప్పటికీ, ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి రశీదు పొందేందుకు మాత్రం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని పలువురు ఆవేదన వ్యక్తంచేశారు. ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం వాటిని కంప్యూటర్‌లో నమోదుచేసే ప్రక్రియ నెమ్మదిగా సాగుతుండటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఎక్కువసేపు నిలబడాల్సి వస్తోందని తెలిపారు. ప్రజావాణి కేంద్రంలో సరైన క్యూలైన్ వ్యవస్థ లేకపోవడం, కంప్యూటర్ల కొరత, సిబ్బంది తక్కువగా ఉండడంవల్ల సమస్య మరింత తీవ్రంగా మారిందని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. కొంతమంది ఉదయం వచ్చినప్పటికీ మధ్యాహ్నం వరకు రశీదు అందక వేచిచూడాల్సి వచ్చిందని తెలిపారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాల్సిన ప్రజావాణి కార్యక్రమం రశీదు ప్రక్రియలో జాప్యంతో ప్రజలకు ఇబ్బందిగా మారిందని అభిప్రాయపడ్డారు. అధికారులు తక్షణమే అదనపు సిబ్బందిని ఏర్పాటుచేసి, ఫిర్యాదుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# జన గణనపై అవగాహన ర్యాలీ



తరిగొప్పుల, మే 11 ప్రభాతవార్త :

జనగణనలో భాగంగా తరిగొప్పుల మండల తహసిల్దార్ మోసిన్ ముజేతబా ఆధ్వర్యంలో సోమవారం మండల ప్రధాన కూడలి నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ జనాభాలెక్కల సేకరణ మొదటివిడత లో భాగంగా సోమవారం నుంచి గృహాలజాబితా గృహాల గణన జరుగుతుందని, దీనికోసమై మీ గృహాలకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు గా నియమించబడిన టీచర్లు వస్తారని, ప్రజలందరూ వారికి సహకరించి వారు అడిగిన సమాచారాన్ని అందించాలని కోరారు. ప్రభుత్వం ద్వారా వచ్చే ఏ పథకాలకు కూడా మీరు ఇచ్చే సమాచారం ద్వారా ఎటువంటి ఇబ్బంది ఉండదని, ఏ పథకం కూడా తొలగించ బడదని, కావున అందరూ నిస్సంకోచంగా సమాచారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచ్ చిలువేరి మహేందర్, ఎంఈఓ నెల్లుట్ల జానకి, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం మధుసూదన్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రభుత్వ శాఖాధికారులు, పార్టీల నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాలలో వేసవి శిబిరం ప్రారంభం



తరిగొప్పుల, మే 11 ప్రభాతవార్త :

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పీఎంశ్రీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరివేద మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యావారోత్సవ సమ్మర్‌క్యాంప్ ను తరిగొప్పుల మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ నేటి నుండి అనగా సోమవారం నుంచి ఈనెల 25వరకు వారం రోజులపాటు సమ్మర్ క్యాంప్ నిర్వహించబడునని, విద్యార్థుల ఉన్నత చదువులకు, సర్వతోముఖాభివృద్ధికి ఈ వేసవి శిభిరం దోహద పడుతుందని, విద్యార్థులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే కాకుండా క్రీడలు, కళలపట్ల కూడా అవగాహన పెంపొందించుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను శిబిరాలకు పంపి ప్రభుత్వం కల్పిస్తున్న ఈ గొప్పఅవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. కార్యక్రమానికి తరిగొప్పుల గ్రామసర్పంచ్ అర్జులజ్యోతి, తహసిల్దార్ మోసిన్, మండల విద్యాశాఖ అధికారి ఎన్. జానకి, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# తడిసన ధాన్యం కొనుగోలుపై రైతుల ఆందోళన

**- ఆర్డీవోను అడ్డుకున్న రైతులు**



జనగామ, మే 11 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొనుగోలుచేయడంతో పాటు, ఇప్పటికే కాంటాచేసిన బస్తాలను వెంటనే తరలించాలని రైతులు అధికారులను వేడుకున్నారు. మార్కెట్‌లో తడిసిన ధాన్యం పదిహేనువేలకు పైగా బస్తాలు ఉండగా, వాటిని తరలించేందుకు కనీసం 15కు పైగా లారీల అవసరం ఉందని స్థానికులు తెలిపారు. ఈ నేపథ్యంలో మార్కెట్‌ను పరిశీలించేందుకు వచ్చిన ఆర్డీవో వాహనంను రైతులు అడ్డుకున్నారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ ఘటనపై స్పందించిన జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి వెంటనే మార్కెట్‌కు చేరుకుని రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకుని, అధికారులతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా వారికి హామీఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు.

# జనగామ వార్త



## ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ప్రజావాణిలో వివిధ సమస్యలతో వచ్చే ప్రజలఅర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఫిర్యాదులను స్వీకరించి పరిశీలించారు. ఈ



సందర్భంగా 190 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు కేటాయిస్తూ, ప్రజా సమస్యలపై తగిన చర్యలు తీసుకొని, త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో వేగంపెంచాలని, పెండింగ్‌లో లేకుండా దరఖాస్తులను ఎప్పటికప్పుడు పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, జెడ్పీ సీఈవో రంగారావు, జనగామ మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, సీపీఓ చిన కోట్యానాయక్, వివిధ శాఖల జిల్లాఅధికారులు పాల్గొన్నారు.

## డీఈఓ కార్యాలయం ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్

**- ఈ - ఆఫీస్‌లోనే అన్ని ఫైళ్లు**

**- భౌతిక ఫైళ్ల నిర్వహణకు స్వస్తి పలకాలి**

**- జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా**





జనగామ టౌన్, మే 11 ప్రభాతవార్త :

ఈ - ఆఫీస్‌లోనే అన్ని ఫైళ్ల నిర్వహణ ఉండాలని జిల్లా కలెక్టర్, విద్యశాఖ అధికారి సందీప్‌కుమార్ ఝా పేర్కొన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మొదటి అంతస్తులోగల జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని అన్నిసెక్షన్లను పరిశీలించి సిబ్బంది పనితీరు, సెక్షన్‌ల నిర్వహణ, ఫైళ్ల నిర్వహణ విధానంపై ఆరాతీశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్యాలయంలో భౌతిక (ఫిజికల్) ఫైళ్ల నిర్వహణ ఉండకూడదని, అన్నిఫైళ్లను డిజిటల్ విధానంలో నిర్వహించేలా చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆఫీసులోనే అన్ని ఫైళ్లు అందు బాటులో ఉండేలా సమగ్ర నిర్వహణ చేపట్టాలని స్పష్టంచేశారు. ప్రతి సెక్షన్‌లో రికార్డుల నిర్వహణ, ఫైళ్ల క్రమబద్ధీకరణ, పెండింగ్ అంశాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ మేరకు కార్యాలయ వ్యవ స్థను మరింతసమర్థవంతంగాతీర్చిదిద్దాలనిఅధికారులకు సూచించారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే మద్దతు ధర

నల్లబెల్లి, మే 11, (ప్రభాతవార్త)

ప్రభుత్వ ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాలలోనే రైతు పండించిన పంటకు మద్దతు ధర లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోత్ చరణ్ సింగ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని నారక్కపేట గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ ను స్థానిక సర్పంచ్ దండెం. సంపత్ అధ్యక్షతన ఏపీఎం సుధాకర్ ఆధ్వర్యంలో చరణ్ సింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఆయన గుర్తు చేశారు. దళారీ వ్యవస్థనుండి అన్నదాతలకు విముక్తి కలిగించేందుకే ఈ కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఆయన పేర్కొన్నారు. గిట్టుబాటు ధర సైతం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే లభిస్తుందని ఆయన రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన



కార్యదర్శి మాలోత్ రమేష్ కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహిళా అశోక్ మాజీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పురుషోత్తం సురేష్. మండల నాయకులు ఎరుకల రవీందర్ పత్తిని మల్లయ్య బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు. కుంచాల రాజు. గ్రామ అధ్యక్షుడు శ్రీపతి సుమన్. గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమార్ స్వామి వార్డు సభ్యులు ధారా అనిత భూపల్లి శ్రీనివాస్ మేరు శివ కడవ చంద్రకళ రాజు మాజీ ఉపసర్పంచ్ వద్దూరి రమేష్ కోదూరి రాయ సాబ్ సి ఏ రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

నల్లబెల్లి, మే 11, (ప్రభాతవార్త)

విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని లక్ష్యసాధన వైపు అడుగులు వేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. ఇటీవల జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 550 కి పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం వరంగల్ పట్టణంలోని జిల్లా కలెక్టర్ సత్య శారద అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిళ్లకు లోను కాకుండా పోటీ తత్వంతో కష్టపడి ఇష్టంగా చదువుకుంటే ఎంతటి కఠినమైన పరీక్షల్లో నైనా ఉత్తీర్ణత సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం వరంగల్ పార్లమెంటు సభ్యురాలు కడియం కావ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాల్య దశ నుండి ఉపాధ్యాయులు చెప్పే పాటలతో పాటు సమాజంలో మెలిగే విషయాలను అవగాహన చేసుకున్నట్లయితే ఎవరెస్టు శిఖరం ఎక్కేందుకు



పడే కష్టం సైతం సులభతరం అవుతుందని వారు పేర్కొన్నారు. 550 నుండి పైన మార్కులు సాధించిన నూట మూడు మంది విద్యార్థులకు జ్ఞాపికతో పాటు ఘనంగా సన్మానించారు. నల్లబెల్లి మండలంలోని నారక్కపేట హై స్కూల్ నుండి 559 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానం పొందిన కందకట్ల మనిశ్విని జిల్లా కలెక్టర్ శాలువా కప్పి ఘనంగా సన్మానించి అనంతరం మెడల్ బహుమతితో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము ప్రతి ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమం 10వ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ ప్రత్యేక తరగతుల కార్యక్రమాలు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల కృషి ఈ విజయానికి దూల పడిందని ఆయన పేర్కొన్నారు. టి ఎస్ జి హెచ్ ఎం ఎ వరంగల్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రవీందర్ సుధాకర్ రావు మండల విద్యాధికారి అనురాధ లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాధికారి సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అధికారుల సూచన మేరకే సాగులో యూరియా వాడాలి

## -వ్యవసాయ శాస్త్రవేత్త వెంకట్ రెడ్డి

నల్లబెల్లి, మే 11, (ప్రభాతవార్త)

రైతులు తమ వ్యవసాయ సాగులో సంబంధిత శాఖ అధికారుల సిఫారసు మేరకే యూరియా వాడాలని వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎ.వెంకట్ రెడ్డి రైతులకు సూచించారు. మండలంలోని గుండ్లపాడు గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రైతు వారోత్సవం, రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు. ఏ వెంకట్ రెడ్డి. సేద్య విభాగ శాస్త్రవేత్త బి.మాధవి లు మాట్లాడుతూ.. రసాయన ఎరువులు వ్యవసాయ సాగులో విచక్షణారహితంగా వాడకుండా భూమిని సంరక్షించాలని వారు కోరారు. పచ్చి రొట్టె, ఎరువులను వేసుకోవాలన్నారు. రసాయన పురుగులు. తెగుళ్ల మందులను అవసరం మేరకే



వాడాలని సూచించారు. వ్యవసాయ సాగులో నాణ్యమైన విత్తనాలను ఎంచుకొని సాగు చేయడం వల్ల అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు రావని వారు తెలిపారు. సాగునీటిని ఆదా చేయడం పంట మార్పిడి కార్యక్రమాలపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. అనంతరం స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి వి అనుష వ్యవసాయ శాఖలోని పథకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మోనిక. పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్. గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు.




# బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ



నల్లబెల్లి, మే 11, (ప్రభాతవార్త)

మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తిప్పని లక్ష్మీనారాయణ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటికి చేరుకోగా ఆ బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం పరామర్శించారు. ముందుగా ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు అనంతరం అనారోగ్య బాధితుడికి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్ జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బైనాల అశోక్ మాజీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎరకల రవీందర్ బత్తిని మల్లయ్య గ్రామ అధ్యక్షుడు శ్రీపతి సుమన్ మాజీ ఉప సర్పంచ్ వద్దూరి రమేష్. కుంచాల రాజు భూపల్లి శ్రీనివాస్ ఇట్టబోయిన కోటి తదితరులున్నారు.

# నీటి ఎద్దడి నివారణే లక్ష్యం

నల్లబెల్లి, మే 11, (ప్రభాతవార్త)

వేసవికాలంలో గ్రామస్తులకు నీటి ఎద్దడిని నివారించడమే గ్రామ పంచాయతీ లక్ష్యమని మండలంలోని బజ్జు తండా గ్రామ సర్పంచ్ జాటోత్ రవి రాథోడ్ పేర్కొన్నారు. బజ్జు తండా గ్రామం తో పాటు శివారు గ్రామమైన చిన్న తండాలో చాలా కాలం నుండి మూలపడిన చేతిపంపులను సోమవారం రిపేరు చేయించి వాడుకలోకి తీసుకువచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు తాగునీటి ఎద్దడిని నివారించడమే గ్రామపంచాయతీ లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సైని కలిసిన వివిధ సంఘాల నాయకులు



నల్లబెల్లి, మే 11, (ప్రభాతవార్త)

ఇటీవల నల్లబెల్లి ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన సాయి ప్రసన్న కుమారును వివిధ సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా సోమవారం కలిశారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పరికిరత్నం. తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య. సిపిఐ మండల సహాయ కార్యదర్శి కందిక రమేష్ మేరీ సంఘం మండల అధ్యక్షులు ఓదెల రవి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పరికి కొర్నెల్. తదితరులున్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జిల్లా ప్రజావాణిలో 65 దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణిలో చేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 65 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలు నుండి స్వీకరించిన సమస్యల దరఖాస్తులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తి గతంగా పరిశీలించాలని సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు అందిన ప్రతి దరఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు దరఖాస్తుదారునికి రశీదు అందజేయాలని, తద్వారా సమస్యల పరిష్కారం పట్ల పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తు పరిష్కారానికి సంబంధించి శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిష్కారం లో ఆలస్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, శ్రీమతి విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారిఅన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కుటుంబ సభ్యుల పూజలు

గణపురం, మే, 11, ప్రభాతవార్త



గణపురం లో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ కుటుంబ సభ్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# సిమెంట్ బెంచీల బహుకరణ

**నానమ్మ, తాతయ్యల స్మారక అర్థం ఏర్పాటు**

**ప్రారంభించిన సర్పంచ్ కొడారి అశోక్**

చిట్యాల, మే 11 ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని రేణు ఎల్లమ్మ తల్లి గుడి వగ్దాడ్ కార్మికుల సౌకర్యార్థం మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు బుర్ర రాజ మల్లమ్మ కనకయ్య దంపతుల స్మారకార్థం సిమెంట్ బెంచ్ ల ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు సోమవారం ఏలేటి రామయ్య పల్లి సర్పంచ్ కొడాలి అశోక్ ప్రారంభించారు. బుర్ర తిరుపతి గౌడ్ సూచన మేరకు అతని కూతుర్లు బుర్ర చాందిని గౌడ్ నందిని గౌడ్ 8 బెంచీలను వారి నానమ్మ, తాతయ్యల పేరుమీద బెంచీలు బహుకరించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. వారికి ఎల్లమ్మ తల్లి గుడి వద్దకు వచ్చిన భక్తులు హర్షం వ్యక్తం చేశారు. పిల్లలను స్పూర్తిగా తీసుకున్న మాజీ మార్కెట్ చైర్మన్ కొత్తురి రాజిరెడ్డి 4 బెంచీలను, కటుకూరి మొగిలి 2 బెంచీలను, 150 మొక్కలను పరిసర ప్రాంతాలలో నాటేందుకు ముందుకు వచ్చారు. ప్రకటించిన బెంచీలను త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మాజీ సర్పంచ్ కసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు బండి సాంబయ్య , సంఘం మాజీ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ గౌడ్, మాజీ వైస్ ప్రెసిడెంట్ గుర్రపు తిరుపతి గౌడ్, బుర్ర రాజేందర్ గౌడ్, బుర్ర రఘు గౌడ్, శ్రీపతి సమ్మయ్య గౌడ్ ,కట్ట గాని నవీన్ గౌడ్, కట్ట గాని వెంకన్న గౌడ్, చిలుముల రమణాచారి, మూసాపురి రవీందర్ చిట్యాల ప్రెస్ అధ్యక్షులు కట్కూరి మొగిలి, శ్యామల ధనుంజయ, ఉపాధ్యాయుడు చింతల సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**

గణపురం, మే11, ప్రభాతవార్త



గణపురం ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఉచిత వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పీఎం శ్రీ మోడల్ పాఠశాలలో ఉచిత వేసవి శిబిరాన్ని సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ నేడు సోమవారం నుండి 25 వరకు ఉచిత వేసవి శిబిరం నిర్వహించడం జరుగుతుందని 100 మంది విద్యార్థులకు మాత్రమే వేసవి శిబిరంలో పాల్గొనే అవకాశం ఉందని ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చని రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు మాత్రమే ఉచిత వేసవి శిబిరంలో అవకాశం ఉంటుందని సర్పంచ్ ఈ సందర్భంగా అన్నారు.ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఈ శిబిరంలో విద్యార్థులకు సృజనాత్మకత, లైవ్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్, స్టోరీ టెల్లింగ్, కుట్లు అల్లికలు, భారతీయ భాష ఉత్సవాలు, క్విజ్ పోటీలు, స్థానిక సాంప్రదాయక ఆటల పోటీలు నిర్వహిస్తారని విద్యార్థినీ విద్యార్థులు ఏ పాఠశాలలో చదువుతున్నప్పటికీ ఈ వేసవి శిబిరంలో ఉచితంగా పాల్గొనవచ్చని ఉచితంగా జీవన నైపుణ్యాలు పొందుకోవచ్చునిఈ అవకాశాన్ని అందరూ విద్యార్థులు వినియోగించుకోవాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థుల కు స్టేషనరీ కిట్లు పంపిణీ చేశారు విద్యార్థులకు ప్రతిరోజూ స్నాక్స్ అందివ్వడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గుర్రం వసంత ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్ ప్రిన్సిపల్ తిరుపతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# జనగణన అధికారులకు ప్రజలు సహకరించాలి

మొగుళ్లపల్లి, మే 11, ప్రభాత వార్త:



జనగణన 2027లో భాగంగా జూన్ 9 వరకు ఇండ్ల గణన చేయడం జరుగుతుందని ఇందులో నివాస యోగ్యం అయినవి, నివాస యోగ్యం కానివి, వాణిజ్య పరమైనవి, పాఠశాలలు, మరియు హాస్టల్ లను సందర్శిస్తారని తహసీల్దార్ సునిత అన్నారు.కావున మండల ప్రజలు అధికారులకు సహకరించి సమాచారం ఇవ్వగలరని అలాగే స్వీయగణన చేసినవారు వారి యొక్క ఐడి నెం చెపితే సరిపోతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అంగన్వాడీ టీచర్లు పిల్లల యొక్క నైపుణ్యాన్ని మెరుగుపరచాలి

**డిడబ్ల్యుఓ మల్లేశ్వరి**

గణపురం, మే 11, ప్రభాత వార్త



గణపురం అంగన్వాడి కేంద్రాలలో టీచర్లు పిల్లల యొక్క నైపుణ్యాన్ని మెరుగు పరచాలని డి డబ్ల్యూ ఓ మల్లేశ్వరి. తెలిపారు. సోమవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బ్లాక్ ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో ఎస్ ఆర్ ఎం (స్కూల్ రెడినెస్ మేళా) కార్యక్రమానికి అంగన్‌వాడీ టీచర్స్ కు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి. భూపాలపల్లి జిల్లా డి డబ్ల్యు ఓ మల్లేశ్వరి కరీంనగర్ టీం లీడర్ శైలజ, భూపాలపల్లి జిల్లా టీం లీడర్ పి.నరేష్. ప్రథమ్ టీం మెంబర్స్ ఎం.కవిత, ఎం. సందీప, జి.రమ్య, జి. స్రవంతి ఎం రఘుదత్త పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంగా అంగన్‌వాడీ టీచర్స్ సహకారంతో జరుగబోయే ఎస్ ఆర్ ఎమ్ మేళాలను విజయవంతం చేయాలని కోరారు. పిల్లలలో శారీరకంగా, మానసికంగా, బౌద్ధికంగా, గణితం మరియు సామాజిక భావోద్వేగాలలో పిల్లలు అభివృద్ధి చెందే విధంగా అభ్యసించే చర్యలు, భయము, బెరుకు లేకుండా పాఠశాలకు వచ్చేలా చూడాలన్నారు. అనంతరం డిడబ్ల్యుఓ ను సన్మానించారు.

# నేడు మొగుళ్లపల్లిలో సహకార బ్యాంకు శాఖ ప్రారంభం

మొగుళ్లపల్లి, మే 11, ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని శితిదిళీ భవన ప్రాంగణంలో వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు డబ్బ్యాసీసీబి నూతన శాఖను మే 12న ఉదయం 10:30 గంటలకు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మరియు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని బ్రాంచ్ మేనేజర్ ఎం. ప్రతిభ,పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నరసింగరావు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రజాప్రతినిధులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

# కనీసం 20 రోజులు పని చేయాల్సిందే

మొగుళ్లపల్లి, మే 11, ప్రభాత వార్త:



20 రోజులైనా ఉపాదిహామీ కూలీలలు తప్పకుండా పనిచేయాలని సోషల్ ఆడిట్ స్టేట్ రీసెర్చ్ పర్సన్ ప్రదీప్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉపాధి హామీ కూలీలు మినిమం 35 రోజులు పని చేయాల్సిందేనని అంత కంటే తక్కువగా పని చేసినట్లయితే వారిని ఉపాధి హామీ పనులకు తీసుకోవడం జరగదని, వారి యొక్క ఉపాధి హామీ కార్డును రద్దు చేయడం కూడా జరుగుతుందనిన్నారు. గత సంవత్సరం కూలీల సంఖ్య తగ్గిందని ఉపాధి హామీ పనికి వెళ్తే డబ్బులు రావని అపోహలతో కూలీల సంఖ్య చాలా వరకు తగ్గేదని ఇప్పుడు మాత్రం ఉపాధి హామీ కూలీలు పనిచేసిన 15 రోజులలోపు 300 రూపాయల చొప్పున డబ్బులు కూలీల ఖాతాలో జమ అవుతున్నాయని గతంలో పనికి రాకున్నా మస్టర్ వేసుకుని ఉపాధి హామీ డబ్బులు జమ చేసుకునేవారని అలాంటి తప్పిదం జరగకుండా ఉండేందుకు. ప్రభుత్వం కూలీల ముఖ చిత్రాన్ని ఫోటో ద్వారా తీసి మాస్టర్ వేయడం జరుగుతుందన్నారు. కొందరికి ఫోటో తీసినప్పుడు ముఖచిత్రం ద్వారా మాస్టర్ పడకపోవడం జరుగుతుందని ఈ సమస్యను తొందర్లోనే పరిష్కారం దొరుకుతుందని ఆయన తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్ బండారి రమేష్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# సమ్మర్ క్యాంపుల్లో విద్యార్థుల్లో మేధస్సును వెలికి తీయాలి

**-జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్**

**మహబూబాబాద్ టౌన్,మే11,ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే సమ్మర్ క్యాంపుల్లో విద్యార్థులు మేదస్సును తెలికి తీసేలా తయారుచేయాలని జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ అన్నారు. సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. సాధారణ సమ్మర్ క్యాంపులు మే11 నుండి 25వరకు జరుగుతాయని తెలిపారు. ఈ క్యాంపుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించి విద్య, క్రీడా, సాంస్కృతిక తదితర కార్యక్రమాల నిర్వహణ కోసం అసిస్టెంట్ డైరెక్టర్ అధికారి పర్యవేక్షణలో సబ్జెక్టుల వారిగా నిపుణుల బోధనలతో పాటు డ్రాయింగ్, పెయింటింగ్, క్యారమ్స్, చెస్ తదితర క్రీడాల్లో అందుబాటులో ఉంటాయని విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా చూడాలన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించే అన్ని కార్యక్రమాల ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించడం కోసం విస్తృత ప్రచారం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిఈవో సత్యనారాయణ మూర్తి, విద్యాశాఖ అధికారులు శ్రీరాములు, అప్పారావు, ఎంఈవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయం చైర్మన్ వెన్నం శ్రీకాంత్‌రెడ్డిని కలసిన కొత్తపేట సర్పంచ్

**బయ్యారం,మే11,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమితులైన వెన్నం శ్రీకాంత్‌రెడ్డిని కొత్తపేట సర్పంచ్ భూక్య ప్రవీణ్‌నాయక్ వారి స్వగృహంలో రెడ్యాలలో మర్యాద పూర్వకంగా మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వెన్నం శ్రీకాంత్ రెడ్డి ప్రజా సేవలో మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. జిల్లా గ్రంథాలయ అభివృద్ధిలో మరింత భాగస్వామ్యం కావాలని ప్రవీణ్ నాయక్ కోరారు.

## వెన్నం శ్రీకాంత్‌రెడ్డిని కలసిన కాంగ్రెస్ నాయకులు

**గార్ల,మే11,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన వెన్నం శ్రీకాంత్ రెడ్డిని వారి స్వగ్రామం రెడ్యాలలో గార్ల కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీకి శ్రీకాంత్‌రెడ్డి చేసిన కృషిని గుర్తించి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా నియమించినందున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా శ్రీకాంత్‌రెడ్డి సోదరుడు బిగ్ టివి అధినేత వెన్నం విజయకాంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసినట్లు తెలిపారు. గ్రంథాలయ చైర్మన్‌ను కలసిన వారిలో గుండా వెంకట్‌రెడ్డి, మాలోతు వెంకట్‌లాల్, మీరా పఠాన్, మారేడు రమేష్ తదితరులు ఉన్నారు.

## దేవాలయ భూముల సర్వే పూర్తి

**మరిపెడ,మే11,ప్రభాతవార్త:**

మండలంలోని గుండెపూడి గ్రామ సీతారామచంద్రస్వామి దేవాలయ భూములకు సంబంధించిన భూముల సర్వే నెంబర్లు 348,374,375,376,379 లలో ఏనిమిది ఏకరాల పదమూడు గుంటల భూమిని అధికారులు సర్వే చేసి హద్దురాళ్లు ఏర్పాటు చేశారు. ఈ సర్వేలో అన్యాక్రాంతానికి గురైన 1 ఎకరం 30గుంటల దేవాలయ భూమిని కనిపెట్టి తిరిగి హద్దులను నిర్ధారించారు. ఏర్పాటు చేసిన హద్దు రాళ్లను ఎవరైనా తొలగించినా దేవాదాయశాఖ చట్టం 30/87 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గండ్రాతి సతీష్, దేవాలయ శాఖ పరిశీలకులు నందనం కవిత, సర్వేయర్ అనిల్, సర్పంచ్, గ్రామస్థులు, సిబ్బంది, జూనియర్ అసిస్టెంట్ శేఖర్, కాలు, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు హనుమాన్ జయంతి సందర్భంగా ర్యాలీ

**బయ్యారం,మే11,ప్రభాతవార్త:**



బయ్యారం మండలకేంద్రంలోని శ్రీ కోదండరామచంద్రస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నేడు ఉదయం 4గంటలకు సుప్రబాత సేవ, సీతారామ చంద్రస్వామికి ప్రత్యేక అభిషేకం, 6.30కి హనుమాన్‌కి అభిషేకం, చందగోష్ఠి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు సుదర్శన చార్యులు తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి సందర్భంగా బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బైక్ ర్యాలీ ఉదయం 8గంటలకు రామాలయ ప్రాంగాణం నుండి ప్రారంభమై బస్టాండ్, జగ్గుతండా, శివాలయం మీదుగా గాంధీ సెంటర్ నుండి రామాలయం వరకు చేరుకుంటుందన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఘన సన్మానం

**గార్ల,మే11,ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలోని గంధంపల్లి కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1983-84 బ్యాచ్‌కు చెందిన పదోవ తరగతి పూర్వ విద్యార్థులతో ఏర్పాటైన హెల్పింగ్ హాండ్స్ సౌజన్యంతో పదోవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. గార్ల మండల ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి పదోవ తరగతి ఫలితాల్లో ప్రతి పాఠశాల నుండి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ బాధ్యులు మాలోతు శివ, కబ్బాకుల వెంకన్నలు మండల విద్యాశాఖ అధికారి మంకిడి వీరభద్రరావు చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల ఎంఈవో వీరభద్రరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను సంస్థ ఆధ్వర్యంలో సన్మానించి ప్రొత్సహించడం అభినందనీయం అన్నారు. మండలంలో 22మంది విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారని వారిలో 20మంది విద్యార్థులను సత్కరించామన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, మోకాళ్ల రామచంద్రు, ఉపాధ్యాయులు చింత రమేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళ

**మహబూబాబాద్ టౌన్,మే11,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా ఉపాధి శాఖ ఆధ్వర్యంలో మారుతీ ఆగ్రోటెక్ ఫెర్టిలైజర్ టెక్నాలజి మహబూబాబా సంస్థ ఆధ్వర్యంలో మార్కెటింగ్ సెల్స్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు ఉద్యోగ మేళ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపాధి కల్పనాధికారి టి.రజిత సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. పదోవ తరగతి చదివి 21 నుండి 35సంవత్సరాల లోపు వారికి అవకాశం కల్పించబడుతుందని అర్హత, ఆసక్తి కలిగిన వారు ఈ నెల 13న జిల్లా ఉపాధి కార్యాలయంలో జరిగే జాబ్‌మేళాకు హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## టీజీఎంఎస్ మరిపెడలో సమ్మర్‌క్యాంపు ప్రారంభం

**మరిపెడ,మే11,ప్రభాతవార్త:**



పీఎంశ్రీ టీజీఎంఎస్ మరిపెడ పాఠశాలలో సోమవారం సమ్మర్ క్యాంపును ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ విసారపు ప్రగతి, వైస్ చైర్‌పర్సన్ సునిత, వార్డు కౌన్సిలర్ కాంతమ్మ కరణ్‌సింగ్‌లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ విసారపు ప్రగతి వైస్ చైర్‌పర్సన్‌తో కలసి మాట్లాడుతూ సమ్మర్ క్యాంపు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈ నెల 11 నుండి 25 వరకు నిర్వహించే సమ్మర్ క్యాంపును విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వేసవి శిభిరాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యం పెంపొందుతాయన్నారు. ప్రధానో పాద్యాయులు అఖ్తరుజ్జమాన్, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహ్మాత్మ జ్యోతిబాపూలే పురస్కారాలు అందుకున్న గార్ల విద్యార్థులు

**గార్ల,మే11,ప్రభాతవార్త:**



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి పదోవ తరగతి వార్షిక పరీక్షల్లో మండలంలో అధిక మార్కులు సాదించి మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థులను, ప్రధానోపాద్యాయులను బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే పురస్కారాలు అందుకున్నారు. సోమవారం హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతి కళాక్షేత్రంలో బీసీటీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ ప్రతిభా పురస్కారంలో గార్ల మండల ప్రభుత్వ పాఠశాలకు చెందిన గార్ల మండల టాపర్లుగా నిలిచిన జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.వైశాలి, ప్రధానోపాద్యాయులు దేవులపల్లి సత్యనారాయణ, కొత్తపొచారం పాఠశాల విద్యార్థిని హర్షిని, ప్రధానోపాద్యాయులు హీరాలాల్ లను సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ప్రతిభా పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ నేత ఎమ్మెల్సీ కృష్ణయ్య, ప్రభుత్వ సలహాదారు వి.హన్మంతరావు, ఎంపి మల్లు రవి, బిసిటిఏ సంస్థ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మంకిడి వీరభద్రరావు, సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఎస్సై సాయికుమార్, ప్రముఖులు గుండా వెంకటరెడ్డి, మండల ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాద్యాయులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## మహిళ మృతిలో ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

**గార్ల,మే11,ప్రభాతవార్త:**

గత సంవత్సరం 2025లో మహిళ మృతిపై ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం గత సంవత్సరం పిండిప్రోలు గ్రామానికి చెందిన పులిగుజ్జు కవిత గార్ల మండలం ముల్కనూరు గ్రామంలో నివాసం ఉంటున్నారు. తన కుమార్తె యోదుల శైలజ మరణానికి కారణం తన అల్లుడైన యోధుల సతీష్(సంపత్) పిండిప్రోలు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ కాంపాటి శ్రీరామ్‌లు కారణమంటూ పిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి యోదుల సతీష్, ఆర్మీ జవాన్ కాంపాటి శ్రీరామ్ లను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## బేగంపేట, రామాంతపూర్ పబ్లిక్ స్కూల్స్‌కు ధరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్ రూరల్,మే11,ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లాలోని నిరుపేద గిరిజన విద్యార్థులు ఒకటవ తరగతి ప్రవేశాలకు 2026-27 విద్యా సంవత్సరానికి గాను లక్కి డిప్ ద్వారా బేగంపేట్, రామాంతపూర్ పబ్లిక్ స్కూల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశాలకై ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈ నెల 18 సాయంత్రం 5గంటల లోపు ధరఖాస్తు చేసుకోవాలని ఈ నెల 22న లక్కిడిప్ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంని తెలిపారు.

# రేవంత్ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత :ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

**నెల్లికుదురు మే 11 ప్రభాతవార్త :**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళి నాయక్ అన్నారు సోమవారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో రూ" 94 లక్షలతో నిర్మించ తలపెట్టిన అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడ, టాయిలెట్స్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేశారు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 15 రోజులపాటు విద్యార్థులకు ఏర్పాటుచేసిన వేసవి ఉచిత శిక్షణ ను వేరువేరుగా ప్రారంభించారు అనంతరం జరిగిన కార్యక్రమాల్లో మాట్లాడారు ప్రభుత్వ పాఠశాలల్లో పేద వర్గాలకు చెందిన పిల్లలు వస్తారని వారికి నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదన్నారు పేద విద్యార్థులు ఆకలితో అలమటిస్తూ చదువుపై దృష్టి సారించక వెనుకబడకూడదని ఉదయం పూట బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్నం కోడి గుడ్డుతో భోజనం పెడుతున్నామని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత ప్రమాణాలతో అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత బోధన కొనసాగుతుందన్నారు కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చదువులో రాణిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా పాఠశాలలో కొన్ని మైనర్ రిపేర్లు చేయించవలసిందిగా ఎమ్మెల్యేకు ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేయగా అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు అంతకుముందు విద్యార్థులకు ఏర్పాటు చేసిన 15 రోజుల వేసవి శిక్షణలో భాగంగా అధికారులతో కలిసి క్రీడలను ప్రారంభించారు వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులి వెంకన్న డిఇఓ సత్యనారాయణమూర్తి, ఎంపీడీవో సింగారపు కుమార్, ఎంఈఓ రాందాస్, ప్రిన్సిపల్స్ ఉపేందర్ రావు, సుమలత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మద్ది రాజేష్, డిసిసి మాజీ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, వివిధ గ్రామాల సర్పంచులు అధికారులు నాయకులు పాల్గొన్నారు



## డ్రైవర్ అజాగ్రత్తతో వ్యక్తి మృతి

**నెల్లికుదురు మే 11 ప్రభాతవార్త:**

ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్త డ్రైవింగ్ వల్ల వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం బీహార్ రాయిగూడా కు చెందిన సంతోష్ కుమార్ మండలంలోని నైనాల గ్రామంలో గత కొన్ని రోజులు నివాసం ఉంటున్నాడు ఈ క్రమంలో ఆదివారం రాత్రి 9:15 గం" లకు మొక్కజొన్నల లోడు ట్రాక్టర్ లో వేసుకొని నెల్లికుదురు నుండి మహబూబాబాద్ రోడ్డులో వెలుతూ ఎలాంటి ఇండికేటర్లు వేయకుండా ఉన్నపలంగా బ్రేకులు వేయడంతో ట్రాక్టర్ వెనకాల ద్విచక్రవాహనంపై వస్తున్న మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ముద్రగణం విశాల్ కుమార్ ట్రాక్టర్ వెనుక భాగంలో చాతికి బలంగా గుద్దుకున్నారు ఇది గమనించిన స్థానికులు వెంటనే 108 కు సమాచారం అందించి మహబూబాబాద్ లోని జిల్లా ఆస్పత్రికి తరలించగా వైద్యులు మార్గమధ్య లోనేమృతి చెందినట్లు నిర్ధారించారని మృతుని భార్య శశాంక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ జరుపుతున్నట్లు తెలిపారు



## కొనుగోళ్లు తక్షణమే ప్రారంభించాలి

**నెల్లికుదురు మే 11 ప్రభాతవార్త :**

మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు వెంటనే ప్రారంభించేలా అధికారులను ఆదేశించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ కు సోమవారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నెలరోజులుగా మార్కెట్లో దాన్యము ఆరబోసుకున్న రైతులు అధికారులు కాంటాలు నిర్వహించక పోవటం వల్ల ఆందోళనకు గురవుతున్నారని అకాల వర్షాల వల్ల ఆరుగాలం కష్టించి పండించిన పంట నీటిపాలవుతుందేమో అని ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి త్వరితగతిన కాంటాలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు నెలరోజులుగా కాంటాలు నిర్వహించక ఎండలో మగ్గుతున్న రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్ ను వేడుకున్నట్లు తెలిపారు

## కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

**నెల్లికుదురు మే 11 ప్రభాతవార్త :**

ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణమే విడనాడాలని సిఐటియు మండల కన్వీనర్ పెరుమాండ్ల బాబుగౌడ్ డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెస్తున్న కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడులను రద్దు చేయాలని నిజ ప్రతులను కాల్చివేశారు అనంతరం ఆయన మాట్లాడారు బ్రిటిష్ ప్రభుత్వ హయాంలో కార్మికుల రక్త తర్పణం చేసి సాధించుకున్న 29 చట్టాలను అమలు చేయాలని అన్నారు కార్మికులకు చట్టారీత్యా సంక్రమించే హక్కులను కాలరాసే విధంగా 4లేబర్ కోడులను కుట్రపూరితంగా అమల్లోకి తెస్తుందని ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు, ఈ కోడ్ల వల్ల కార్మికుల శ్రమను దోచి కార్పొరేట్ శక్తులకు బానిసలుగా మార్చే కుట్రకు కార్మిక వర్గం చైతన్యమై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కారం రవి, ఇసంపల్లి ఐలేష్ సురేష్ ఉప్పలయ్య వెంకన్న వీరస్వామి శ్రీను మహేందర్ శేఖర్ బిక్షపతి నరేష్ హరీష్ వెంకన్న ఐలయ్య తదితరులు పాల్గొన్నారు



## కార్మికులను కట్టు బానిసలు చేసే లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలి

### సిఐటియు జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణి

**పరకాల మే 11 (ప్రభాత వార్త**

)కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్స్ తక్షణమే రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్త కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా పరకాలలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం భూపాలపల్లి రోడ్డు లోని భాస్కర్ ట్రేడర్స్ వద్ద కేంద్ర బిజెపి ప్రభుత్వం లేబర్ కోడ్స్ నోట్ పై చేయడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం లేబర్ కోడ్స్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా కోశాధికారి బొట్ల చక్రపాణిమాట్లాడుతూ బ్రిటిషు కాలం నుండి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్లుగా మార్చడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కరోనా కాలంలో దేశ ప్రజలు బయటకు రానటువంటి పరిస్థితుల్లో లేబర్ కోడ్ల ను చట్టాలుగా మార్చిందని, కార్మికుల పొందుతున్న చట్టాలు సంక్షేమ పథకాలు ఈఎస్ఐ, పిఎఫ్ వంటి సౌకర్యాలను కుదిస్తూ లేబర్ కోడ్స్ ను తీసుకువచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాలను 12 గంటలకు పెంచిందని వాపోయారు. ఈ విధానాలను రద్దు చేయాలని లేకపోతే కార్మికుల యొక్క ప్రతిఘటన వస్తుందని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. యజమానులకు కార్మికులను కట్టు బానిసల్లాగా చేసే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని దినాలు 12 గంటలకు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని వెనక్కి తీసుకోవాలని లేదంటే ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. వారానికి 48 గంటల పని దినాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక చట్టాలు అమలు చేయాలని లేని పక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగు బుద్ధి చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు బొచ్చు ఆదాం కృష్ణంరాజు, సాంబయ్య గణేష్ వేణు ఓంకార్ రాజు రమేష్ మొగిలి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## రైతు సొమ్మును అపహరించిన దొంగలు

**నెల్లికుదురు మే 11 ప్రభాతవార్త :**

ఆరుగాలంకష్టించి పండించిన పంటకు వచ్చిన డబ్బును బ్యాంకులో విడిపించుకుని ఇంటికి తిరుగు ప్రయాణమైన రైతు సొమ్ము క్షణాల్లో దొంగలు మాయం చేసిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది స్థానిక ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రామన్నగూడెం గ్రామానికి చెందిన కనకం హనుమంతు తాను పండించిన వరి ధాన్యం విక్రయించగా వచ్చిన రూ" 95,000 స్థానిక ఎస్బిఐ బ్యాంకులో విడిపించుకుని సైకిల్ పై తిరుగు ప్రయాణమై అంబేద్కర్ సెంటర్ కు రాగా సైకిల్ వెనుక చక్రంలో గుడ్డ ముక్క ఇరుక్కపోయిందని పక్కనే ఉన్న సైకిల్ షాప్ లో వెనుక చక్రం సరి చేపిస్తుండగా ఇది గమనించిన గుర్తు తెలియని దొంగలు సైకిల్ హ్యాండిల్ కు కవర్లో తగిలించి ఉన్న డబ్బులను అపహరించి పరారయ్యారు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు

## ఒకే కుటుంబంలో ఇద్దరి మృతి బాధాకరం

### ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు.

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని కర్లపల్లి గ్రామంలో బావిలో లేగ దూడ పడిన సందర్భంగా దూడను రక్షించే క్రమంలో ఊపిరి ఆడక



తండ్రి కొడుకులు రసుపుత్ రాజు, రసపుత్ పవన్ బావిలోకి దిగినప్పుడు ఊపిరడక స్వర్గస్తులయ్యారు. వారి కుటుంబాన్ని కర్లపల్లి స్వగృహంలో పరామర్శించి వారికి ధైర్యాన్ని కల్పించి మరణించిన తండ్రి కొడుకుల చిత్రపటానికి పూలుచల్లి వారి ఆత్మ శాంతించాలని కోరుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్ రావు, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్, మధుసూదన్ రెడ్డి, తాటికొండ శ్రీను, లకావత్ చందులాల్, నామపూర్ణ, బొల్లం ప్రసాద్, సర్పంచ్ సీతారాం నాయక్, బాలాజీ నగర్ సర్పంచ్ మాలోత్ గాంధీ, భూక్య మోహన్ రాథోడ్, సంతోష్, రమేష్, జల్లెల కొమరయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డిఎం

**ములుగు (ములుగు బ్యూరో) ప్రభాతవార్త ::**

నేడు అనగా 12వ తేదీ మంగళవారం రోజున డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు వరంగల్ టు డిపో మేనేజర్ ఎం రవిచందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ములుగు జిల్లా పరిధిలోని వరంగల్ టు డిపో బస్సు సర్వీసులు నడిచే ప్రాంతాల ప్రజలు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు 9959558556 నెంబర్ కు ఫోన్ చేసి తమ సలహాలు సూచనలు ఇవ్వాలని ప్రయాణికులను డిఎం కోరారు.



## కటాక్షపూర్, హౌస్ బూజుర్గ్‌లో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీల ఏర్పాటు

**ఆత్మకూరు, ప్రభాతవార్త మే 11**

: ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్, హౌస్ బూజుర్గ్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీల ఏర్పాటు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రేవూరి జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కమిటీల ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా జలంధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు గుర్తింపు కల్పించడంతో పాటు ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకత్వాన్ని గ్రామాల నుంచి తయారు చేయడమే కమిటీల ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో గ్రామ కమిటీలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీలకు అభినందనలు తెలిపారు.

## పెద్దిరెడ్డి చెరువు బలిగొన్న పదో తరగతి విద్యార్థి అజయ్ ప్రాణం.

**కమలాపూర్: ప్రభాతవార్త.**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామంలో సోమవారం విషాదం నెలకొంది. పదో తరగతి పాసైన ఆనందంలో ఉన్న 16 ఏళ్ల బాలుడి ప్రాణాలు అకారణంగా గాల్లో కలిసిపోయాయి.గ్రామానికి చెందిన బీనవేణి ఉమా భిక్షపతి దంపతుల చిన్న కుమారుడు అజయ్ స్నేహితులతో కలిసి గ్రామ శివారులోని పెద్దిరెడ్డి చెరువుకు ఈతకు వెళ్లాడు. ఇటీవలే పదో తరగతి ఉత్తీర్ణుడై సెలవులను ఆనందంగా గడపాలనుకున్న అజయ్ చెరువులోని లోతైన గుంతలో పడి ఊపిరాడక మృతి చెందాడు. క్షణాల్లో జరిగిన ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.ఈ ప్రమాదానికి కారణం అక్రమ మట్టి తవ్వకాలేనని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా జేసీబీలతో చెరువులో ప్రమాదకరంగా మట్టి తోడేయడం వల్ల పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని, అవే ప్రమాదాలకు కారణమవుతున్నాయని వాపోతున్నారు.గత ఏడాది కూడా నడిమి కుంట చెరువులో 56 ఏళ్ల తోట సుగుణ అనే మహిళ ప్రమాదవశాత్తూ ఇలాంటి గుంతలో పడి మృతి చెందిందని గుర్తు చేస్తున్నారు.“మరెన్ని ప్రాణాలు పోతే కానీ అధికారులకు కళ్లు తెరుచుకుంటాయి? అక్రమార్కులపై చర్యలు తీసుకునే వరకు మా పిల్లల ప్రాణాలకు రక్షణ లేదు“ అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరిన్ని ప్రాణాలు పోకముందే అధికారులు స్పందించి అక్రమ మట్టి తవ్వకాలను పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు.ఘటనపై కమలాపూర్ ఎస్సై మధు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.మృతుడి కుటుంబానికి తీరని లోటు మిగిల్చిన ఈ ఘటన మరోసారి అక్రమ మట్టి తవ్వకాల ప్రమాదాన్ని బయటపెట్టింది.

## సిద్ది లింగేశ్వర ఆలయ పునర్నిర్మాణానికి రూ.5 లక్షల విరాళం

**ఆత్మకూర్ ప్రభాతవార్త మే 11**

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో వెలసిన పురాతన శ్రీ సిద్ది లింగేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు గ్రామ దాతలు ముందుకు వస్తున్నారు. కాకతీయ రాజుల కాలంలో నిర్మితమైన ఈ ఆలయం కాలగర్భంలో శిథిలావస్థకు చేరుకోవడంతో గ్రామస్తులు, భక్తులు కలిసి ఆలయాన్ని తిరిగి వైభవంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన ప్రముఖ దాతలు సూరం నారాయణ రెడ్డి భాగ్యలక్ష్మి దంపతులు ఆలయ నిర్మాణానికి రూ.5,00,116 విరాళాన్ని అందజేసి తమ ఆధ్యాత్మిక సేవాభావాన్ని చాటుకున్నారు. సూరం నారాయణ రెడ్డి దంపతులు అందించిన విరాళం ఇతర దాతలకు స్ఫూర్తిగా నిలుస్తుంది” అని పేర్కొన్నారు. దాత దంపతులు మాట్లాడుతూ,“స్వామివారి కృపతోనే మా కుటుంబం అభివృద్ధి చెందింది. ఆలయ పునర్నిర్మాణంలో మా వంతు సహకారం అందించడం అదృష్టంగా భావిస్తున్నాం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీరుకుళ్ళ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ ఎన్నపురెడ్డి రాజిరెడ్డి, వైస్ చైర్మన్ పిట్టల ప్రభాకర్, దగ్గు సమ్మారావు, లక్కర్సు రాజశేఖర్, తాటిపర్తి మోహన్‌రావు, అంకతి రాజ్‌కుమార్, మానగాని శంకర్, దుండి కుమార్, లొల్లటి రాజు పాల్గొన్నారు



## డిజిటల్ సామాగ్రి ప్రారంభించిన సర్పంచ్

**గూడూరు, మే 11, ప్రభాతవార్త**

గూడూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిజిటల్ తరగతుల నిర్వహణ



కొరకు ఏర్పాటు చేసిన సాంకేతిక సామాగ్రిని, మానిటర్ ను స్థానిక సర్పంచ్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ కళాశాలల్లో కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధనకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆమె కొనియాడారు. విద్యా వారోత్సవాల సందర్భంగా డిజిటల్ ఎక్విప్మెంట్ ని ప్రారంభించడం ఆనందదాయకమన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ పరశురాములు ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపక బృందం సర్పంచ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి, పంచాయతీ కార్యదర్శి మధు నాయుడు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గమ్మ గుడి వార్షికోత్సవం

**గూడూరు, మే 11, ప్రభాతవార్త**



మండలంలోని తీగలవేణి గ్రామంలో నూతనంగా దుర్గమ్మ గుడి నిర్మించి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం వార్షికోత్సవ వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకలు తిలకించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రాజునాయక్, కమిటీ సభ్యులు లింగన్న, రాజు, రవి, వీరన్న, చక్రు, బోడియా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో సిసి కెమెరాలు ఏర్పాటు

**గూడూరు, మే 11, ప్రభాతవార్త**

మండలంలోని అపరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ అజ్మీర భరత్ నాయక్ ఆధ్వర్యంలో నూతనంగా సీసీ కెమెరాలు సోమవారం ఏర్పాటు చేశారు. పోలీసు అధికారుల సూచన మేరకు గ్రామపంచాయతీ నుండి గ్రామాల్లోని ముఖ్య కూడళ్లలో ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు ఎస్సై గిరిధర్ రెడ్డి, ఉప సర్పంచ్ నర్ర కుమార్, వార్డు సభ్యులు శ్రీను,వెంకన్న, మహేందర్, వెంకన్న, స్వరూప, గంగ, ఆంజనేయులు, గ్రామ నాయకులు కర్ణాకర్, ఉప్పలయ్య, రామ్,వెంకన్న, కోటయ్య పాల్గొన్నారు.



## జిల్లా గ్రంధాలయ చైర్మన్ కు అభినందన

**గూడూరు, మే 11, ప్రభాతవార్త**

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ గా ఎన్నికై తన స్వగ్రామమైన రెడ్యాలకు విచ్చేసిన వెన్నం శ్రీకాంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ గూడూరు మండల నాయకులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కమిటీ ముక్తేశ్వర్ గౌడ్, భూక్య అభిరాం నాయక్, గార్లపాటి ప్రదీప్ రెడ్డి, వంగపండ్ల యాకయ్య పాల్గొన్నారు.




## వేం అభినందన సభకు తరలిరండి

**కేసముద్రం, మే 11, ప్రభాతవార్త**

రాజ్యసభ సభ్యుడుగా ఎన్నికై మొదటి సారిగా మన ప్రాంతానికి వస్తున్న సందర్భంగా నిర్వహించే వేం నరేందర్ రెడ్డి సన్మాన, అభినందన సభకు కేసముద్రం మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వేం అభిమానులు భారీ ఎత్తున తరలి రావాలని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు కోరారు. ఈసందర్భంగా మార్కెట్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడారు. మహబూబాబాద్ బాలాజీ గార్డెన్లో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డికి సన్మాన, అభినందన సభ ఎమ్మెల్యే డా. భూక్యా మురళి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారనీ పేర్కొన్నారు. ఈనేపథ్యంలో మండల నాయకులు,మున్సిపల్ చైర్మన్లు,వైస్ చైర్మన్ లు,వార్డు కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు ,వార్డు సభ్యులు, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు ఈ సభలో పాల్గొనీ విజయవంతం చేయగలరని తెలిపారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి అంబటి మహేందర్ రెడ్డి, ఆర్టీసీ అథారిటీ సభ్యులు రావుల మురళీ, నాయకులు నీలం దుర్గేశ్, చిలువేరు సమ్మయ్య గౌడ్, భానోత్ చిన్న వెంకన్న, వేముల శ్రీనివాస్ రెడ్డి, జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోకల శ్రీనివాస్, బనిశెట్టి వెంకటేశ్, భానోత్ బాలు నాయక్, డైరెక్టర్లు చిదురాల వసంత రావు, ఎండీ అయ్యూబ్ ఖాన్, కౌన్సిలర్లు తరాల వీరేష్ యాదవ్, ధారావత్ కిషోర్, బద్య నాయక్, అంగోత్ బాల, వల్లాందాసు రవి, భానోత్ బాలునాయక్ , కనుకుల రాంబాబు, ఎండీ తాజుద్దీన్, శ్రీరామ్ కిరణ్, షేక్ ముజ్జు, ఎండీ నయీం, రషీద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## దళారుల దందాను అరికట్టలేని అధికారులు

**కేసముద్రం, మే 11, ప్రభాతవార్త**



కేసముద్రం వ్యవసాయ మార్కెట్ సమీపంలో జరుగుతున్న దళారుల దందాను మార్కెట్ అధికారులు అరికట్టలేక పోతున్నారని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ విమర్శించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ దన్నసరి సొసైటీ ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా మార్కెట్ తో పాటు వివిధ గ్రామాలలో మక్కల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని కాంటాలు పెట్టిన బస్తాలను రవాణా చేసేందుకు లారీలు లేక, గన్ని సంచుల కొరత వల్ల రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపుల పడాల్సి వస్తుందన్నారు. పంటను విక్రయించేందుకు తీసుకు వస్తున్న సమయంలో కొంతమంది దళారులు మార్కెట్ కు వెళితే ఆలస్యం అవుతుందని మాయమాటలు చెప్పి రైతుల సరుకులను మార్కెట్ బయటనే కొనుగోలు చేసి జీరో దందా నిర్వహిస్తున్నారన్నారు. దీనివల్ల మార్కెట్ ఆదాయానికి గండిపడడమే కాకుండా, తేమ సాకు చూపుతూ ధర తగ్గిస్తూ, వే బ్రిడ్జిల వద్ద తూకం వేసి మిల్లులకు, ట్రేడింగ్ కంపెనీలు తీసుకొని వచ్చిన ట్రాక్టర్ల నుంచి 30 కేజీల మక్కలను తరుగు పేరుతో కోత విధిస్తూ దోపిడి చేస్తున్నారని పేర్కొన్నారు. నగదు కావాలంటే కమిషన్ కట్ చేస్తున్నారని, లేకపోతే వాయిదా పద్ధతిలో చెక్కులను ఇస్తూ బ్యాంకుల చుట్టూ రైతులను తిప్పుతున్నారని ఆరోపించారు. ఇంత తతంగం జరుగుతున్న మార్కెట్ అధికారులు కళ్ళున్న కబోదుల్లా వ్యవహరించడం సిగ్గుచేటనీ, దీని ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో మార్కెట్ అధికారులను అనుమానించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా మార్కెట్ అధికారులు చొరవ చూపి జీరో దందాను అరికట్టి, రైతులను మోసం చేసే దళారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# యంగ్ అచీవర్‌లకు సన్మాన కార్యక్రమం

## ఉత్తమ ప్రతిభ గల వారిని మంత్రి కొండా సురేఖ,ఎంపీ కడియం కావ్య,జిల్లా కలెక్టర్ సన్మానం

**వరంగల్ సిటి మే11 ప్రభాతవార్త**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగావిద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం యంగ్ అచీవర్ సన్మాన కార్యక్రమాన్ని ఉర్సు గుట్ట ప్రాంతంలోఎస్సెస్సీ !!ఇంటర్మీడియట్ 202526 విద్యా సంవత్సర టాపర్లకు,క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.అటవీ దేవాదాయ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ,ఎంపీ కడియం కావ్య,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.పదవ తరగతి ఫలితాలలో 550 మార్కులు,103మంది ఇంటర్మీడియట్ లో 980 కంటే ఎక్కువ మార్కులు వచ్చిన 14 మంది విద్యార్థిని విద్యార్థులకు మెడల్స్,మెమెంటో శాలువాలతో సన్మానించారు.చెస్ చాంపియన్ మాస్టర్ కొండా శ్రీయాంశ్ మురళీ కృష్ణ పటేల్ కు మంత్రి చేత సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆడపిల్లలకి చదువెందుకు అనే మాట నుండి ఆడపిల్లలే ర్యాంక్ సాధించటంలో ముందుండే పరిస్థితిని మనం చూస్తున్నాము అన్నారు.కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రిపేరు, పుస్తకాలు పంపిణీ,రెండు జతల యూనిఫాం,కామన్ మెనూ,డైట్ ఛార్జీల పెంపు, నాణ్యమైన విద్య అందించడం తో పాటు మిడ్ డే మిల్స్ ద్వారా పౌష్టిక ఆహారం రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది అని తెలిపారు.కలలు కనండి,ఆ కలలు నిజమయ్యే లా అహర్నిశలు కష్ట పడాలన్నారు.మనపై మనకు నమ్మకం ఉన్నప్పుడే లక్ష్యాలు సాధ్యం చేయగలమని వారు అన్నారు.విద్యార్థులు ఎప్పుడూ పాజిటివ్ థింకింగ్ తో ముందుకు సాగాలని,సోషల్ మీడియాకు దూరంగా ఉంటేనే ఫోకస్ పెరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 100!! ఉత్తీర్ణత కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి చదివించాలని ,అంబేద్కర్ చెప్పిన 'పే బ్యాక్ టు సొసైటీ' భావన అలవర్చుకోవాలి అని ఈసందర్భంగా పేర్కొన్నారు.ఈ సంవత్సరం జిల్లాలో 136 స్కూల్స్ 100!! ఉత్తీర్ణత సాధించుట లో కష్టపడి చదివిన విద్యార్థిని విద్యార్థులదని,అదనపు క్లాస్ లు నిర్వహించిన స్కూల్ హెడ్మాస్టర్ లు, సంబంధిత టీచర్ల కృషి అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి,జడ్పీ సీఈవో రాంరెడ్డి,డీఈవో రంగయ్య నాయుడు, ఆర్డిఓ ఉమా,వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్ లు ఇక్బాల్, శ్రీకాంత్,ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల అధికారులు,భాగ్యలక్ష్మి ౖ పుష్పలత,రమేష్, నారాయణ రెడ్డి,డివైస్ ఓ అనిల్,సంబంధిత అధికారులు పలువురు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకు సర్వం సిద్ధం

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణలో ఎలాంటి అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఇంటర్మీడియట్ శాఖ ఆధ్వర్యంలోరెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతి రాజ్, వైద్య తదితర శాఖల అధికారులతో ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహణపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ నెల 13వ తేది నుండి 21వ తేదీ వరకు పరీక్షలు జరుగనున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షల సమయాలు...మొదటి సంవత్సరానికి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు,రెండవ సంవత్సరం వారు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ముందుగా చేరుకోవాలని సూచించారు.మొదటి సంవత్సరం విద్యార్థులు ఉదయం 8:30 గంటల వరకురెండవ సంవత్సరం విద్యార్థులు మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు విద్యార్థులు మరియు సిబ్బందికి పూర్తిగా నిషేధించబడినట్లు స్పష్టం చేశారు. నిశితంగా పరిశీలించిన తదుపరి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేయబడినట్లు, ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పరిక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ కేంద్రాలు మూసేయ్యాలని తెలిపారు. సురక్షి త మంచినీరు సరఫరా చేయాలని సూచించారు. మహాదేవపూర్, కాటారం, భూపాలపల్లి మరియు చిట్యాల మండలాలలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి సంవత్సరం 913 మంది, రెండో సంవత్సరం 306 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ౖ, ఎస్పీ నరేష్ కుమార్, డిఆర్వో వసంత కుమారి, ఇంటర్మీడియట్ అధికారి వెంకన్న, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు

## దోమల నివారణకు ఇంటింటికీ ఫాగింగ్ వడదెబ్బపై ప్రజలకు అవగాహన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాలతో రంగంలోకి దిగిన బృందాలు

**కాటారం, మే 11, ప్రభాతవార్త**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం కాటారం మండలం బొప్పారం గ్రామంలో విస్తృత ఆరోగ్య సేవా కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిహెచ్. మధుసూదన్, జిల్లా మలేరియా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సందీప్ ఆదేశాల మేరకు.. స్థానిక వైద్యాధికారిణి డాక్టర్ మోనిక నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు ప్రబలకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి డ్రై డే నిర్వహించారు. నిల్వ ఉన్న నీటిని తొలగించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆల్ఫా సైపర్ మేత్రిన్ 5!! మందుతో గ్రామంలోని వీధులన్నింటిలో దోమల నివారణకు పిచికారీ చేయించారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు వివరించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండే మధ్యాహ్నం వేళల్లో బయటకు రావద్దని, ఉదయం 11 గంటల లోపే పనులు ముగించుకోవాలని సూచించారు. ఒక లీటర్ నీటిలో ఓఆర్ఎస్ కలిపి తాగాలి లేదా నిమ్మరసం, చిటికెడు ఉప్పు కలిపిన ద్రావణాన్ని తీసుకోవాలని అన్నారు. నీరసంగా అనిపించినా, వడదెబ్బ లక్షణాలు కనిపించినా వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆశ్రయించాలని సూచించారు. చిదినేపల్లి సర్పంచ్ బాల్నే జగదీశ్వర్ రెడ్డి, ఉప సర్పంచ్ కొర్రల రాజయ్య, జిల్లా అకడమిక్ టీం సభ్యులు కాపర్తి రాజు, తలకోటి పరమేశ్వర్, హెల్త్ అసిస్టెంట్లు తేజావత్ సమ్మయ్య, సుజాత, ఆశా కార్యకర్త రాజేశ్వరి, వార్డు సభ్యులు మంతెన రాజేశ్వర్, శ్రీనివాస్, సమ్మయ్య, లచ్చయ్య, దేవేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన కలెక్టర్ రాహుల్ శర్మ

## భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులకు ఆదేశం

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం జిల్లా కేంద్రంలోని ఈవిఎం గోదామును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు మరియు వీవీపాట్ యంత్రాల భద్రతను పరిశీలించారు.గోదాంలో అమలు చేస్తున్న భద్రతా చర్యలు, సీసీటీవీ పర్యవేక్షణ, అగ్ని మాపక పరికరాలు, డబుల్ లాక్ సిస్టమ్ తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, యంత్రాల నిర్వహణ రికార్డులు, స్ట్రాంగ్ రూమ్ రిజిస్టర్‌లను కూడా తనిఖీ చేసి, ఎన్నికల సంగం సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత మరియు నిష్పాక్షి కత కోసం ఈవిఎంల భద్రత అత్యంత కీలకమని తెలిపారు. గోదాంలో ఉన్న అన్ని యంత్రాలు సక్రమంగా భద్రపరచబడి ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకాలు చేశారు.ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల విక్రయాల కట్టడికి కఠిన చర్యలు

## జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో**

నకిలీ విత్తనాల విక్రయాలను కట్టడి చేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నకిలీ విత్తనాల నియంత్రణ, ఫార్మర్ రిజిస్ట్రీ, పచ్చి రొట్ట ఎరువుల వినియోగం, నానో యూరియా వినియోగంపై అవగాహన తదితర అంశాలపై వ్యవసాయ, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ విత్తనాల నియంత్రణ కోసం మండల, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన బృందాలు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. మండల స్థాయిలో రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ శాఖల అధికారులు, జిల్లా స్థాయిలో పోలీస్, వ్యవసాయ శాఖలతో పాటు విత్తన కంపెనీల ప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో నిరంతర మానిటరింగ్ నిర్వహించాలని స్పష్టం చేశారు.నకిలీ విత్తనాల విక్రయాలు జరిగితే సంబంధిత డీలర్ల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ పచ్చి రొట్ట ఎరువుల వినియోగాన్ని పెంచాలని, నానో యూరియా వినియోగంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు.ఫార్మర్ రిజిస్ట్రీ పురోగతిపై క్లస్టర్ వారీగా సమీక్షి ంచిన కలెక్టర్ గోరి కొత్తపల్లి క్లస్టర్‌లో 82 శాతం నమోదు కావడం పట్ల ఏఓ సారయ్య ను అభినందించారు. జిల్లాలో ఇప్పటివరకు 67 శాతం ఫార్మర్ రిజిస్ట్రీ జరిగిందని పేర్కొంటూ, ప్రతిరోజూ పురోగతి నివేదికను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.వానాకాలం సాగు సమయానికి రైతులకు అవసరమైన విత్తనాలు సమృద్ధిగా అందుబాటులో ఉంచాలని, విత్తనాల నాణ్యతలో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అధిక దిగుబడికి నాణ్యమైన విత్తనాల ఎంపిక కీలకమని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని టాస్క్ ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేసి అక్రమ నిల్వలు, రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫార్మర్ రిజిస్ట్రీ పై బాగా ఫోకస్ చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, ఎస్పీ నరేష్ కుమార్, మహదేవపూర్ ఏడీఏ శ్రీపాల్, అన్ని మండలాల వ్యవసాయ అధికారులు, క్లస్టర్ ఏఈఓలు పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవ మొదటిరోజు కార్యక్రమం ప్రారంభం

**ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవం**

మహాదేవపూర్, మే 11, ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా, తెలంగాణ విద్యా కమిషనర్ ఆదేశాల మేరకు మహాదేవపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం నుంచి 17వ తేదీ వరకు కళాశాల విద్యా వారోత్సవ కార్యక్రమాలుఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ కార్యక్రమం విద్యార్థుల అభివృద్ధికి, సామాజిక సేవా దృక్పథానికి దోహదపడనున్నట్లు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు .కళాశాల ప్రిన్సిపాల్ జన్ను విజయ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాదేవపూర్ సర్పంచ్ హసీనా భానో హాజరయ్యారు. సర్పంచ్ కళాశాల అడ్మిషన్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. విద్యార్థినులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొని, సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి అని సూచించారు. మహాదేవపూర్ గ్రామపంచాయితీ పాలకవర్గం సభ్యులు, విద్యార్థినీలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి టాపర్లకు 'మహా' సన్మానం

**విద్యార్థులను నగదు బహుమతులతో ప్రోత్సహించిన సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్**

**ఉపాధ్యాయుల అంకితభావమే విజయానికి మూలం...**

**ఉప సర్పంచ్ శ్రీజ సంతోష్‌బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా పురస్కారాల ప్రదానోత్సవం**

మహాదేవపూర్, మే 11, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. అత్యుత్తమ మార్కులు సాధించి స్కూల్ టాపర్స్ గా నిలిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్, ఉప సర్పంచ్ శ్రీజ సంతోష్ హాజరయ్యారు. పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. ప్రథమ బహుమతి కింద రూ. 1000, ద్వితీయ బహుమతిగా రూ. 500, తృతీయ బహుమతిగా రూ. 500 నగదును సర్పంచ్ తన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ మాట్లాడుతూ.. తాను పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మహాదేవపూర్ బాలుర పాఠశాల విద్యార్థులు రికార్డు స్థాయిలో ర్యాంకులు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయడం వల్లే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతోందని, దానికి ఈ ఫలితాలే నిదర్శనమని కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇదే పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. తమ పిల్లల ప్రతిభను గుర్తించి గౌరవించినందుకు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను ప్రోత్సహించడం వల్ల గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో పోటీతత్వం పెరుగుతుందని స్థానికులు పేర్కొన్నారు.



## విద్యార్థుల పట్టుదల తల్లిదండ్రులు ప్రోత్సాహం

**ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు ఘన సన్మానం**

**విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి**

**కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి**

మహాదేవపూర్, మే 11, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, 100!! ఉత్తీర్ణత సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తీర్ణతతో పాటు 500లకు పైగా మార్కులు సాధించిన నిట్టూరి అక్షయ, వడ్లకొండ నవ్య శ్రీ,, కావేరి, రమణిల తల్లిదండ్రులకు కాళేశ్వరం సర్పంచ్ వెన్నపురెడ్డి మోహన్ రెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థుల విజయాలకు ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం కీలకమని అన్నారు.ప్రభుత్వ పాఠశాలలు నేడు నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా మారుతున్నాయని జిల్లా పరిషత్ పాఠశాల కాళేశ్వరం విద్యార్థులు సాధించిన ఫలితాలు గ్రామానికి గర్వకారణమని, భవిష్యత్తులో వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. సమ్మర్ క్యాంప్ ద్వారా పిల్లల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, భాషా నైపుణ్యాలు పెంపొందుతాయన్నారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని అయన కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొనికల రాజేందర్ మాట్లాడుతూ..విద్యార్థుల సమగ్రాభివృద్ధే పాఠశాల లక్ష్యమని చదువుతో పాటు కళలు, క్రీడలు, సైన్స్, భాషా నైపుణ్యాల అభివృద్ధికి సమ్మర్ క్యాంప్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సంవత్సరం 100!! ఉత్తీర్ణత సాధించడం ఆనందంగా ఉందని ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రుల సహకారంతో ఇంకా మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తాం అని తెలిపారు. అంతకుముందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 15 రోజుల విద్య వారోత్సవాల సమ్మర్ క్యాంప్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మే 11 నుండి 25 వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యా వారోత్సవాలు నిర్వహించబడతాయని వారు తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెమ్మాల సుధీర్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు వి. విజయశ్రీ,, ఎ.సువర్ణ, ఎ.జ్యోతి, టి.శిరీష, జి.శారద, జె. సమ్మయ్య, సిఆర్ పిలు సతీష్, బానయ్య,వి ద్యార్థుల తల్లిదండ్రులు, నిట్టూరి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆధర్యపడవద్దు అండగా ఉంటాం

**మృతుల కుటుంబాలకు పుట్ట మధుకర్ పరామర్శ**

మహాదేవపూర్, మే 11, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలం బొమ్మపూర్, బేగ్లూరు గ్రామాలలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పర్యటించారు. ఇటీవల పలు కారణాలతో మరణించిన కుటుంబాలను పరామర్శించారు. బొమ్మపూర్ గ్రామానికి చెందిన ఓడేటి మల్లారెడ్డి ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా బేగ్లూరులోని ముక్కెర రాజమల్లు ఇటీవల మరణించగా కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆధార్య పడవద్దు అండగా ఉంటానని వారు హామీ ఇచ్చారు. పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అన్కారి ప్రకాష్, అలీమ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## మహాదేవపూర్ ప్లేట్ బ్యాంక్‌కు ఆదర్శంగా నిలిచిన మన్విత్ రెడ్డి మొదటి జన్మదిన వేడుక

**ప్లాస్టిక్‌కు నో...స్టీల్ ప్లేట్లకు యస్**

**పర్యావరణ స్పృహ చాటిన బీరం కుటుంబం**

మహాదేవపూర్, మే 11, ప్రభాతవార్త



ప్లాస్టిక్ రహిత మండలంగా మహాదేవపూర్‌ను తీర్చిదిద్దే క్రమంలో మరో ఆదర్శ ఘట్టం ఆవిష్కృతమైంది. సామాజిక స్పృహ కలిగిన బీరం నరేందర్ మానస దంపతులు తమ కుమారుడు మన్విత్ రెడ్డి మొదటి జన్మదిన వేడుకను ప్లాస్టిక్ ప్లేట్లకు పూర్తిగా దూరంగా జరుపుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు.ఎకో క్లబ్ మహాదేవపూర్ సభ్యులు మడక మధు, బొక్కల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నారం సర్పంచ్ నీర్ల ప్రభాకర్ సహకారంతో నిర్వహించిన కార్యక్రమంలో ప్లాస్టిక్ ప్లేట్ల వాడకం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, పర్యావరణ నష్టాలను వివరించారు.ప్లాస్టిక్‌లో వేడి ఆహారం వడ్డిస్తే మైక్రోప్లాస్టిక్స్, బిస్ఫినాల్, ఫ్తాలేట్స్ లాంటి విష రసాయనాలు ఆహారంలో కలిసి కిడ్నీ, కాలేయం, గుండె, హార్మోన్ల వ్యవస్థను దెబ్బతీస్తాయని, పిల్లల ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపుతాయని అవగాహన కల్పించారు.స్టీల్ ప్లేట్ బ్యాంక్‌తో పర్యావరణ హిత విందుదీంతో స్ఫూర్తి పొందిన బీరం కుటుంబం మహాదేవపూర్ ప్లేట్ బ్యాంక్ నుండి స్టీల్ ప్లేట్లు, గ్లాసులు తీసుకుని వందలాది అతిథులకు విందు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వాడకుండా పర్యావరణ హితంగా జన్మదిన వేడుక జరుపుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమం అనంతరం ప్లేట్లను శుభ్రపరిచి తిరిగి ప్లేట్ బ్యాంకుకు అప్పగించారు. కార్యక్రమంలో ఎకో క్లబ్ సభ్యులు మడక మధు మాట్లాడుతూ...ఒక్క కుటుంబం వేసే చిన్న అడుగు వందల మందికి స్ఫూర్తినిస్తుందన్నారు. మన్విత్ రెడ్డి మొదటి పుట్టినరోజే గ్రామానికి పర్యావరణ పాఠం నేర్పింది అని కొనియాడారు. బంధువులు, గ్రామ పెద్దలు పాల్గొని బీరం కుటుంబాన్ని అభినందించారు.ప్రస్తుతం 600 స్టీల్ ప్లేట్లు, 300 గ్లాసులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలో ఏ కార్యక్రమం జరిగినా ఉచితంగా తీసుకుని, శుభ్రపరిచి తిరిగి ఇవ్వవచ్చునని తెలిపారు. మేము ప్రకృతిని ప్రేమిస్తాం... ప్లాస్టిక్‌ను వద్దంటాం అనే నినాదంతో ఈ బ్యాంకు నడుస్తోందన్నారు. ప్లాస్టిక్ వద్దు – ఆరోగ్యమే ముద్దు అని నిరూపించిన మన్విత్ రెడ్డి కుటుంబానికి, సహకరించిన అన్నారం సర్పంచ్ నీర్ల ప్రభాకర్కి , చొరవ చూపిన ఎకో క్లబ్ సభ్యులకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో కారోబార్ వేమునూరు రవీందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

**సర్పంచ్ ఎన్నం సునీత నరేష్**

మహాముత్తారం, మే 11, ప్రభాత వార్త

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సోమవారం మహా ముత్తారం మండలం నర్సింగాపూర్ గ్ర్రామలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్సర్పంచ్ ఎన్నం సునీత నరేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రైతులు దళారులకు ధాన్యం వి క్రయించి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

కాటారం, మే 11, ప్రభాతవార్త

రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఏఎంసీ చైర్మన్ పంతకాని తిరుమల సమ్మయ్య పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని అంకుశాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటించి ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. రైతుల సౌకర్యార్థం గ్రామాల చెంతనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బ్రహ్మారెడ్డి, అంకుశాపూర్ సర్పంచ్ కల్పనా దేవయ్య, ఉప సర్పంచ్ కర్క ఉమాశంకర్, బయ్యారం సర్పంచ్ ఇనుగాల లింగయ్య, ఐకేపీ సెంటర్ ఇంచార్జ్ ఐలి శ్రీనివాస్, వార్డు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి బిషప్,విజపాల్ రెడ్డి

కాజీపేట్ మండల్ మే11(ప్రభాతవార్త)



దళిత క్రైస్తవుల రాజ్యాంగ హక్కుల సాధనకై వరంగల్‌లో ఫాదర్,నవీన్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ మెత్రాసన బిషప్,విజపాల్ రెడ్డి మాట్లాడుతూ,దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలన్న డిమాండ్ పై రోమన్ క్యాథలిక్ సంఘం గత 40 ఏళ్లుగా రాజీలేని పోరాటం చేస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలనేది వారి ప్రాథమిక హక్కు.ప్రతి ఏటా ఆగస్టు 10వ తేదీని మేము నిరసన దినంగా పాటిస్తున్నాము.ఈ సుదీర్ఘ పోరాటంలో సమస్య,పరిష్కారమయ్యే వరకు రోమన్ క్యాథలిక్ సంస్థానం దళిత క్రైస్తవులకు అండగా ఉంటుంది.సమావేశంలో పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి.అయూబ్ మాట్లాడుతూ,ఈ న్యాయమైన డిమాండ్‌కు కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని,పార్టీ అగ్ర నాయకత్వంతో చర్చించి మద్దతు లభించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మాజీ ఉ పముఖ్యమంత్రి, బిఆర్ఎస్ నాయకులు,డాక్టర్,తాటికొండ.రాజయ్య ఈ ఉద్యమానికి తమ పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం సిపిఐ నాయకులు రాజమోళి,సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి,సున్నా.అప్పారావు మాట్లాడుతూ,దేశంలో మతం మారినంత మాత్రాన కుల వివక్ష పోలేదని, కులం ఉన్నంత కాలం ఎస్సీ హోదా కొనసాగాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవుల సమస్యను మతపరమైన కోణంలో కాకుండా సామాజిక వివక్ష కోణంలో చూడాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రేవ,అశోక్ పాల్, బోడ.డిన్న, ఫాదర్ జోసెఫ్, రాజమోహన్, పొలిమేర సృజన్ కుమార్, ప్రవీణ్, ఎన్ కిరణ్, జన్ను ఇర్మియా, అరుణ్ జేమ్స్, కొడవటి రవి తదితర నాయకులు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

## శ్వేతార్కలో ఘనంగా హనుమాన్



## జయంతి వేడుకలు

కాజీపేట్ మండల్ మే11(ప్రభాతవార్త

)సపరివార సమేత స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు దేవాలయంలో కొలువైన యోగ ఆంజనేయ స్వామివారికి హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవాలయ పరిపాల నిర్వాహకులు అయినవోలు సాయి కృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఉదయం స్వామివారికి పంచామృత పంచవర్ణ సహస్ర ధార ఏకధారా అభిషేకం,నిర్వహించారు.అనంతరం వడమాల పూ జసామూహికంగా హనుమాన్ చాలీసా పారాయణం తీర్థ ప్రసాద అన్నపూర్ణ భవన్లో అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు శీనమ్మ,మహేశ్వరి, యోగా ఆంజనేయ స్వామి దేవాలయం ఇంచార్జ్, అరుణ్ రెడ్డి, వెంకట సాయి, తేజ పద్మ గాయత్రి తదితరులు పాల్గొన్నారు

## తప్పిపోయిన బాలికను అప్పగించిన మడికొండ పోలీసులు



కాజీపేట్ మండల్ మే11(ప్రభాతవార్త)

తప్పిపోయిన బాలికను అప్పగించిన మడికొండ పోలీసులు. ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామానికి చెందిన మాచర్ల.సాంబరాజు యొక్క కూతురు మాచర్ల శ్రీవల్లి వయసు ఆరు సంవత్సరాలు కులం ముదిరాజు. వేసవి సెలవులకు మేనత్త ఇంటికి డిజిల్ కాలనీ కాజీపేట కి వచ్చి ఆడుకుంటూ తప్పిపోయి మడికొండకు రాగా అట్టి అమ్మాయిని పోలీసు వారు గుర్తించి తన తల్లిదండ్రులకు అప్పగించనైనది,గుర్తించి అప్పగించిన పోలీస్ కానిస్టేబుల్ సంపత్,భాస్కర్ ను సిఐ, ఎస్ఐ,పోలీస్ సిబ్బంది అభినందించారు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు

## నూతన బిషప్ కు శుభాకాంక్షలు తెలియజేసిన వస్కుల.చిరంజీవి

కాజీపేట్ మండల్ మే11(ప్రభాతవార్త)



ఫాతిమా నగర్ బిషప్ హౌస్ లో ఓరుగల్లు నూతన పీఠ కాపరిగా ఎన్నికైన శుభ సందర్భంగా దుగ్గింపూడి.విజయ పాల్ రెడ్డి కి హృదయపూర్వక శుభాకాంక్షలు ప్రేమతో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్,ఉపాధ్యక్షులు.వస్కుల.చిరంజీవి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు

## సమ్మర్ క్యాంపును ప్రారంభించిన మండల విద్యాధికారి



నిడమనూరు ప్రభాతవా ర్తమే 11

మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వ హించనున్న " సమ్మర్ క్యాంప్ " కార్యక్రమాన్ని నిడమనూరులో సోమవారం మోడల్ స్కూల్లో మండల విద్యాధికారి లావూరి వెంకన్న నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు నిర్వహించమన్నారు. ఈ సమ్మర్ క్యాంపులో చిత్రలేఖనం, సంగీతం సైన్స్ ప్రయోగాలు, క్రీడలు, చెస్, వ్యక్తిత్వ వికాసం, ఇంగ్లీష్ సంభాషణ యోగా తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు, విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే సమ్మర్ క్యాంపు ముఖ్య ఉద్దేశమని అని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల విద్యాధికారి రామావత్ రవి నాయక్, ప్రధానోపాధ్యాయులు బూరుగు నిర్మల, కాంప్లెక్స్ హెచ్ఎం గౌతమ్ నాయక్, గ్రామ ఉపసర్పంచ్ రజిత రెడ్డి,పి ఆర్ టి యు మండల అధ్యక్షులు పాంపాటి శ్రీనివాస్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## బండి సంజయ్ 24గంటల్లో రాజీనామా చేయాలి

జిల్లా అధ్యక్షుడు కంచర్ల, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి రూరల్ మే 11 ప్రభాతవార్త



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ 24 గంటల్లో తన పదవికి రాజీనామా చేయాలని, లేదంటే కేంద్ర ప్రభుత్వం ఆయనను పదవి నుంచి బర్తరఫ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి జైలుకు పంపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ మైనర్ బాలిక ఫిర్యాదు చేసేందుకు పోలీస్ స్టేషన్‌కు వెళ్లినా గంటల తరబడి పోలీసులు స్పందించకపోవడం కాంగ్రెస్, బీజేపీల మధ్య ఉన్న చీకటి ఒప్పందానికి నిదర్శనమని ఆరోపించారు. ఇదే ఘటన సామాన్యుల విషయంలో జరిగి ఉంటే పోలీసులు వెంటనే పోక్సో కేసు నమోదు చేసి హడావుడి సృష్టించేవారని విమర్శించారు. బాధిత బాలికతో సిట్టింగ్ జడ్జి సమక్షంలో వెంటనే వాంగ్మూలం నమోదు చేయాలని, ఆ తర్వాత ఏదైనా జరిగితే దానికి పూర్తి బాధ్యత బండి సంజయ్‌దేనని హెచ్చరించారు. మంత్రి పదవిలో కొనసాగుతూ తన ప్రభావాన్ని ఉపయోగించి బాధిత కుటుంబంపై ఒత్తిడి తీసుకురావచ్చని ఆరోపించారు.రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు స్పందించకపోతే మహిళలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు. రాష్ట్రంలో మహిళా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు ఇప్పటికీ స్పందించకపోవడం దారుణమన్నారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ, మాజీ జెడ్పీటీసీ సుబ్బూర్ బీరు మల్లయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, బి ఆర్ ఎస్ నాయకులు శెట్టి బాలయ్య యాదవ్, పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు ర్యాకల శ్రీనివాస్,కౌన్సిలర్ రాజు మాజీ కౌన్సిలర్లు,కంచి మల్లయ్య మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ జక్కా రాఘవేందర్ రెడ్డి, డైరీ డైరెక్టర్ పండు, రమేష్,బురాన్, ఇస్మాయిల్, సూరజ్, అజయ్,మహిళలు పాల్గొన్నారు

## వేసవి శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

మిర్యాలగూడ,మే 11 ప్రభాతవార్త

విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని వివిధ అంశాలలో ఆటలు కంప్యూటర్ సైన్స్ ప్రయోగాలు యోగ తదితర విషయాల్లో శిక్షణ పొంది భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. పీఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎన్.విజయ కుమారి అధ్యక్షతన వేసవి శిక్షణ శిబిరాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. మండల విద్యాధికారి ధర్మనాయక్ మాట్లాడుతూ " చైర్ పర్సన్ సుధా బాలకృష్ణ 34, 35 వ వార్డ్ కౌన్సిలర్లు స్వప్న, దైద సోమసుందర్, మాజీ కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య యాదవ్, కొర్ర కృష్ణ కాంత్, గాంధీ పార్క్ ప్రధానోపాధ్యాయులు కురువ, రాంరెడ్డి, మధు, సైదిరెడ్డి, లక్ష్మా, నాగరాణి, మాధవి, జ్యోతి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో సామాన్యుడిలా ఆటోలో ప్రయాణించిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ, మే 11 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలో దీర్ఘకాలంగా వేధిస్తున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే పట్టుదలతో ఉన్న మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సోమవారం వినూత్నంగా స్పందించారు. అధికారిక వాహనాలను పక్కన పెట్టి, సాధారణ పౌరుడిలా లోకల్ ఆటోలో ప్రయాణించి క్షేత్రస్థాయి పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. ప్రధాన కూడళ్లలో వాహనాల రద్దీ, అస్తవ్యస్తంగా ఉన్న పార్కింగ్, రహదారుల ఆక్రమణల వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆటోలో తిరుగుతూ పరిశీలించారు. సాగర్ రోడ్, హనుమాన్ పేట ఫ్లైఓవర్, గణేష్ మార్కెట్ ప్రాంతాల్లో తిరిగి వాహనదారులు, పాదచారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మిర్యాలగూడ అభివృద్ధిలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ అత్యంత కీలకమని ఇందుకు వాహనదారులు వీధి విక్రయ దారులు ప్రజలు సహకరించాలని కోరారు

## నేడు పెద్ద హనుమాన్ జయంతి

పరకాల మే 11 (ప్రభాత వార్త

వైశాఖ బహుళ దశమి పూర్వాభాద్ర నక్షత్రంలో జన్మించిన ఆంజనేయుడు శ్రీరాముడి భక్తుడు. శివపురాణంలోని రుద్రసంహితలో చెప్పినట్లుగా శివాంశాసంభూతుడైన ఆంజనేయుడు విష్ణుస్వరూపుడైన శ్రీరాముడిని కొలుస్తూ బుద్ధి, పరాక్రమాలు గల వ్యక్తిగా రామాయణంలో దర్శనమిస్తాడు. భగవంతునికంటే భక్తుడు గొప్పవాడనే సత్యాన్ని స్వామి నిరూపించాడు. అందుకే హనుమలేని రామాలయం, నంది లేని శివాలయం ఉండదు. హనుమను పూజిస్తే సకల దేవతలను పూజించినట్లేనని పరాశర సంహిత చెప్పింది. మంగళవారం పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా పరకాల డివిజన్ లోని ఆంజనేయస్వామి ఆలయాలన్నీ ముస్తాబయ్యాయి. దీక్షా విరమణలు, ఇరుముడి బంధనం, ప్రత్యేకపూజలు, అభిషేకాలకు సిద్ధం చేశారు. పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయాలు దీక్షాపరులు, భక్తుల రామ, హనుమ నామస్మరణలు, అభిషేక పూజలు, భజనలతో మార్మోగనున్నాయి. ఘనంగా హనుమాన్ ఇరుముడులు...ఆంజనేయస్వామి దీక్ష పరుల ఇరుముడి ధారణ కార్యక్రమం సోమవారం పరకాల డివిజన్ లోని అన్ని గ్రామాల్లో ఆలయాల్లో ఘనంగా జరిగింది. పట్టణంలోని దక్షిణముఖ ఆంజనేయస్వామి ఆలయంలో కిరణ్ కుమార్ చార్య 41 రోజు, 21, 11 రోజుల పాటు కఠోర దీక్షలను చేపట్టిన వారికి అంజన్నస్వామి మాలధారులకు మంత్రోచ్చారణలతో ఇరుముడి కార్యక్రమాన్ని చేపట్టగా కుటుంబ సభ్యులు ఇరుముడి బియ్యం, కట్నాలు సమర్పించారు. స్వాములు ఆలయం చుట్టూ ప్రదిక్షణలు చేసి కొండగట్టు ఆంజనేయస్వామి, భద్రాచలం సీతారాముల దర్శనానికి బయలుదేరారు

## అంగరంగ వైభవంగా రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు

ఆత్మకూర్ ప్రభాతవార్త మే 11

మండల కేంద్రంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవాలైన శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు, కంఠమహేశ్వర స్వామి, జమదగ్ని మహర్షి, సురమాంబ, వనమైసమ్మ, పోతరాజు విగ్రహాల ప్రతిష్టాపన మహోత్స వాలు భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా కొనసాగుతున్నాయి. మూడో రోజు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాల్లో భాగంగా భక్తులు పసుపు, కుంకుమ, పూలు, పవిత్ర జలాలతో భారీగా తరలివచ్చారు. డప్పు చప్పుళ్లు, మేళతాళాల నడుమ మహిళలు, యువకులు భక్తి పారవశ్యంలో ఊరేగింపుగా ప్రధాన కూడలికి చేరుకున్నారు. వేద పండితులు ఏరుకొండ రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవతా విగ్రహాలకు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో రేణుక ఎల్లమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం, మహాభిషేకం నిర్వహించగా ఆలయ ప్రాంగణం జై ఎల్లమ్మ నినాదాలతో మారుమోగింది. మహోత్స వాల సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## జూనియర్ కళాశాల ప్రచార కరపత్రాలు ఆవిష్కరణ

ధర్మసాగర్, మే11(ప్రభాతవార్త):

తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి కార్యక్రమం తొలి రోజు సందర్భంగా హనుమకొండ జిల్లా ధర్మసాగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సి పాల్ అస్నాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ఏలియా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె కళాశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్న అధ్యాపకులను అభినందించారు. అలాగే ప్రభుత్వంచే కళాశాలకు మంజూరైన నూతన డిజిటల్ ప్యానెల్‌లను, కళాశాల ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. సాధారణ విద్యార్థుల నుంచి అసాధారణ ఫలితాలను సాధిస్తున్న కళాశాల ప్రిన్సి పాల్ అస్నాల శ్రీనివాస్ సేవలను ప్రశంసించారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మరిన్ని విద్యా అవకాశాలు కల్పించేందుకు ఈ విద్యాసంవత్స రంలో కళాశాల అడ్మిషన్లు పెంచేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సి పాల్ అస్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ నాణ్యమైన విద్య, ఉన్నత విద్యకు శిక్షణ సహకారం, అల్పాహారం, మధ్యాహ్న భోజన వసతులతో ప్రభుత్వం కళాశాలల అభివృద్ధికి పలు విధాలుగా కృషి చేస్తోందని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉత్తమ భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొంత కొమరమ్మ, వార్డ్ సభ్యులు సాంబరాజు, ప్రేమ్ కుమార్, అధ్యాపకులు రాములు, బాబురావు, ఆజాం, ప్రభాకర్, సదానందం, గోపాలకృష్ణ, గణేష్, వెంకట్, యాక రాబలి, రాజేందర్, చంద్రశేఖర్ తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

## సమ్మర్ క్యాంపు ను ప్రారం భించిన సర్పంచ్ ఆడెపు స్ర వంతి దయాకర్

ఐనవోలు, ప్రభాతవార్త





మండలంలోని ఒంటిమామి డిపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో 15 రోజుల పాటు విద్యార్థులకు ఉచిత శిక్షణ కా ర్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయు లు శివ కుమార్ తెలిపారు. సోమవారం ఎంఈఓ పులి ఆనందంతో కలిసి సర్పంచ్ ఆడెపు స్రవంతి దయాకర్ వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రా రంభించారు. ఈ నెల 11 నుంచి మే 25 వరకు వేసవి శిక్షణ శిబిరాన్ని నిర్వహించ నున్నట్లు హెచ్ఎం తెలిపా రు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. వేసవి సెలవుల్లో ప్రభుత్వ నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులను విద్యార్థులు స ద్వినియో చేసుకోవాలన్నారు. ఎంఈఓ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు శిక్షణ తరగతులు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. కార్యక్రమాన్ని విద్యా ర్థులు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ మోహ న్, తదితరులు ఉన్నారు

## మిషన్ భగీరథ పనులు పూర్తి

ధర్మసాగర్, మే 11 (ప్రభాతవార్త):

ముప్పారం గ్రామానికి ఇటీవల డీఎంఎఫ్‌టీఎల్ నిధుల కింద మంజూరైన రూ.3 లక్షల విలువైన మిషన్ భగీరథ పనులు పూర్తయినట్లు గ్రామ సర్పంచ్ గుంటిపల్లి రేణుక తెలిపారు. గ్రామంలో గత 15 రోజులుగా ముమ్మరంగా కొనసాగుతున్న మిషన్ భగీరథ పైప్‌లైన్ మరమ్మతులు, ఇంటింటికి నల్లా కనెక్షన్ల పునరుద్ధరణ పనులను సోమవారం ఆమె పాలకవర్గ సభ్యులతో కలిసి పరిశీలించారు. యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన ఈ పనులు పూర్తి కావడం ఆనందంగా ఉందని సర్పంచ్ రేణుక పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా ఆరోగ్యకరమైన తాగునీరు అందిస్తున్నామని తెలిపారు. తాగునీటి సమస్య నివారణ కోసం 8 చేతిపంపుల మరమ్మతులు పూర్తి చేసి, ప్రతి రోజు అన్ని కాలనీలకు తాగునీటి సరఫరా చేస్తున్నట్లు వివరించారు. ఈనెల 15న ఎమ్మెల్యే కడియం శ్రీహరి గ్రామంలో పర్యటించనున్నారని, పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయడంతో పాటు 60 మంది పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తాళ్లపల్లి కుమారస్వామి గౌడ్, వార్డు సభ్యులు శ్వేతా సాగర్, మల్లయ్య, రాజేష్, యాదగిరి తదితరులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

## ప్రభుత్వ విద్యాభివృద్ధిపై అవగాహన

కమలాపూర్ ప్రభాత వార్త



.ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమలాపూర్ వేదికగా "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" పేరుతో 7 రోజుల అవగాహన కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మే 11 నుండి మే 17 వరకు కొనసాగనుంది. ప్రారంభోత్స వ కార్యక్రమానికి కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్, గూడూరు సర్పంచ్ బండి వనజ కళాధర్, ఎంపీడీఓ గుండెబాబులు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలతో కలిసి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అతిథులు వివరించారు. విద్యా ప్రమాణాల పెంపు, మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ప్రజలకు వివరించారు. విద్యాభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజ భాగస్వామ్యం కూడా అత్యవసరమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కళాశాల ప్రిన్సి పాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. వచ్చే ఏడు రోజుల పాటు వివిధ అవగాహన కార్యక్రమాలు, ప్రదర్శనలు, చర్చా వేదికల ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు

## గట్ల నర్సింగాపూర్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభం

భీమదేవరపల్లి: మే 11 (ప్రభాతవార్త)

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విద్యా వారోత్స వాల్లో భాగంగా సోమవారం గట్ల నర్సి ంగాపూర్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి ఎం సునీతారాణి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీతరాణి మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరం తేదీ.11.05. 2026 నుండి 25.11 2026 వరకు 15 రోజుల పాటు కొనసాగుతుందని ఈ శిక్షణ శిబిరాన్ని గట్లనరసింగాపూర్ విద్యార్థులతో పాటుగా చుట్టుపక్కల గ్రామాల్లో ఉన్న విద్యార్థులు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ మాట్లాడుతూ వేసవి శిక్షణ శిబిరాల ద్వారా విద్యార్థులు తమకు ఇష్టమైన రంగాలలో శిక్షణ పొందేందుకు, వారికున్న నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకునేందుకు ఈ శిబిరాలు తోడ్పడతాయని కావున విద్యార్థులు అధిక సంఖ్యలో ఈ శిక్షణా శిబిరాలలో పాల్గొనాలని విద్యార్థులను కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు డోరి రమేష్ మాట్లాడుతూ శిక్షణ శిబిరాలు 15 రోజుల పాటు కొనసాగుతాయని వీటిలో ఆటలు, పాటలు డాన్సు లు, చిత్రలేఖనం, సంగీతం, కంప్యూటర్ శిక్షణ, సైన్స్ ప్రయోగాల నిర్వహణ మొదలగు అంశాలపై ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శిక్షకులు శిక్షణ ఇస్తారని కావున విద్యార్థులు ఇట్టి సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బి. శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శి మధు, కావేరీ పర్యవేక్షకులు ఇ. రాంకిషన్ రాజు, పాఠశాల ఉపాధ్యాయులు కే. శ్రీనివాస్, ఎ .శ్రీనివాస్ రెడ్డి, బి. అశోక్ కుమార్, షహనా, ఎం విజయ్ కుమార్, ఎం నవీన్ కుమార్, రవళి, శాంత, ఎన్. శ్రీనివాస్, వెంకటస్వామి, దుర్గయ్య , విద్యార్థులు పాల్గొన్నారు

## ఓగ్లాపూర్ గ్రామంలో జాగృతి పోలీస్ కళా బృందం అవగాహన కార్యక్రమం

దామెర, మే 11ప్రభాత వార్త :



వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళా బృందం ఆధ్వర్యంలో దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓగ్లాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 7 గంటల నుంచి 9:15 గంటల వరకు సాగిన ఈ కార్యక్రమంలో శాయంపేట సీఐ సుధాకరెడ్డి గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామాల్లో యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే 8712584473 నంబర్‌కు లేదా డయల్ 100కు సమాచారం అందించాలని కోరారు. అలాగే విద్య ప్రాముఖ్యత, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాల నిర్మూలన, సీసీ కెమెరాల అవసరం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మూఢనమ్మకాల నిర్మూలనపై మ్యాజిక్ షో ద్వారా సందేశాలు అందించడంతో పాటు, వృద్ధాప్యంలో తల్లిదండ్రులను గౌరవంగా చూసుకోవాలని సూచించారు. జాగృతి పోలీస్ కళా బృందం సామాజిక అంశాలపై పాటలు పాడి ప్రజలను ఆకట్టుకుంది. సైబర్ నేరాలపై నాటిక ప్రదర్శిస్తూ 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో దామెర ఎస్సైలు అశోక్, రమేశ్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పోలీస్ సిబ్బంది, కళా బృందం సభ్యులు, హెడ్ కానిస్టేబుళ్లు వెంకటేశ్వర్లు, రత్నయ్య, పీసీ పూల్ సింగ్, హోంగార్డులు శ్రీనివాస్, విక్రమ్ రాజు, నారాయణ, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన సుమారు 200 మంది ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యారు

## పోగొట్టుకున్న సర్టిఫికెట్లను బాధితురాలికి అందజేసిన హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్

ఏప్రిల్ 11, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:పోగొట్టుకున్న సర్టిఫికెట్లను హన్మకొండ సీఐ మచ్చ శివకుమార్ బాధితురాలు పవిత్రకు సోమవారం అందజేశారు. వివరాల్లోకి వెళితే రేగొండ మండలానికి చెందిన పవిత్ర అనే అమ్మాయి తన యొక్క ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్, క్యాస్ట్, ఇన్కమ్, ఆధార్ ఒరిజినల్ సర్టిఫికెట్లను పోగొట్టుకొనగా వాటి యొక్క ఆచూకీ కనుకొని బాధితురాలు పవిత్రకు సోమవారం అప్పగించడం జరిగినది అని హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒరిజినల్ సర్టిఫికెట్లను తనకు అందజేసినందుకు సిఐ మచ్చ శివకుమార్ కు మరియు పోలీస్ సిబ్బందికి పవిత్ర ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## మైనర్ బాలికలకు న్యాయం చెయ్యాలి

### పొన్నం అనిల్ కుమార్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ మహాశక్తి ఆలయంలోని అమ్మవార్ల సాక్షి గా మైనర్ బాలికకు,తన కొడుక్కి ఎలాంటి సంబంధం లేదని ప్రమాణం చేయగలవా అంటూ ఓ ప్రజాప్రతినిధిని ఉద్దేశించిజిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ అన్నారు.సోమవారం కరీంనగర్ జిల్లా



కేంద్రంలోనీ తెలంగాణ చౌక్ లో పోక్సో కేసులో వెంటనే భగీరత్ ను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ బారాసా శ్రేణులతో కలిసి ఆయన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆ ప్రజాప్రతినిధికి వ్యతిరేకంగా నినాదాలు చేసారు.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి మైనర్ బాలికకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ మైనర్ బాలిక విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి,ఆ ప్రజాప్రతినిధికి సహాయం చేస్తున్నట్లు అనిపిస్తుందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు.ఆ ప్రజాప్రతినిధి వెంటనేరాజీనామా చేసి,నిజాయితీ నిరూపించుకోవాలని సవాల్ విసిరారు.అదేవిధంగా భగీరత్ ను వెంటనే పోక్సో కేసులో అరెస్ట్ చేయాలనీ,మైనర్ బాలికకు న్యాయం జరిగేంతవరకు బారాసా పార్టీ పోరాడుతుందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మీర్ షౌకత్ అలీ , నారదాసు వసంత రావు , బొంకూరి మోహన్ , అన్వేష్ , రవి నాయక్ , సైఫ్ , నయీం , సతీష్ , దినేష్ , రవి గౌడ్,గోడిషాల పావని గౌడ్, బత్తిని కీర్తి లతా గౌడ్ , రుద్ర రాధ , అజంతా , హిమబిందు, శ్రీలత , రాజమణి , రేణుక , అరుణ, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన ఫార్మసీ కళాశాలలో జంతుశాల ప్రారంభం

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ మానేరు డ్యామ్ దగ్గర ఉన్న శాతవాహన ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ వారోత్సవాల సందర్భంగా "యానిమల్ హౌస్"(జంతుశాల)ను సోమవారం ప్రారంభించినట్లు ఒక ప్రకటనలో వైస్ చాన్సలర్ ఆచార్య ఉమేష్ కుమార్ పేర్కొన్నారు.ఈ జంతు ప్రయోగశాల, జంతువులకు ఆశ్రయం కల్పించి వాటిని సంరక్షి ంచడానికి, ప్రీ క్లినికల్ రీసెర్చ్ చేయడానికి, విద్యార్థులకు ఉపయోగపడుతుందని తెలిపారు.బి ఫార్మసీ,ఎంఫార్మసీలలో కొత్త ఆవిష్కరణలను చేయడానికి కొత్త పరిశోధనలను చేసి అంతర్జాతీయ స్థాయిలో సదస్సులలో పాల్గొనడానికి అధ్యాపకులకు ప్రయోగశాఉపయోగపడుతుందని తెలియజేశారు. విద్యార్థులకు ఔషధ నిర్వహణ జీవ సంబంధమైన యంత్రాంగాల విషయాలను నేర్చుకోవడానికి వీలు కల్పిస్తుందని వివరించారు.ఈ జంతుశాలతో ఫార్మసీ పరిశోధనలలో మరింత ముందుకు వెళ్లడానికి ఆస్కారం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్,కళాశాల ప్రిన్సిపాల్ డా.శ్రీశైలం,సీడీసీ డీన్ డా. జాఫర్,డా. శ్రీవాణి, డా. నజీముద్దీన్ మున్వర్, అధ్యాపకులు డా. క్రాంతి, డా. అనిల్ డా.భాగ్యలక్ష్మి ృ. డాక్టర్ శ్రీవిద్య, డా. అశ్విని, డా. అర్చన, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నట్లు పేర్కొన్నారు...




## పీఎం శ్రీ మోడల్ స్కూల్‌లో సమ్మర్ స్పెషల్ క్యాంప్ ప్రారంభం

కమలాపూర్: ప్రభాతవార్త.

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్, కమలాపూర్ వేదికగా నిర్వహిస్తున్న 15 రోజుల సమ్మర్ స్పెషల్ క్యాంప్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. మే 11 నుంచి 25 వరకు జరిగే ఈ శిబిరాన్ని హనుమకొండ జిల్లా విద్యాధికారి గిరాజు గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు.ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతూ డీఈవో గిరాజు గౌడ్ విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశమిచ్చారు. "వేసవి సెలవులు అంటే కేవలం టీవీలు, ఫోన్లకు అతుక్కుపోవడానికి కాదు. ఇవి మీ ప్రతిభను మీరే తెలుసుకునే సువర్ణావకాశం. పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, కళలు, క్రీడలు, సైన్స్, వ్యక్తిత్వ వికాసం వైపు అడుగులు వేయాలి" అని సూచించారు. "పీఎం శ్రీ పాఠశాలల ఉద్దేశ్యం కేవలం మార్కులు తెప్పించడమే కాదు. సమాజానికి ఉపయోగపడే బాధ్యత గల పౌరులను తీర్చిద్దడమే. కుట్టు, అల్లికలు, చిత్రలేఖనం వంటి చేతి వృత్తులు నేర్చుకుంటే ఆత్మనిర్భరత పెరుగుతుంది. గేమ్స్, స్పోర్ట్స్, క్విజ్, స్టోరీ టెల్లింగ్ వల్ల ఆలోచనా శక్తి, మాట్లాడే ధైర్యం పెరుగుతాయి. మ్యాథ్స్, సైన్స్ ల్యాబ్ సందర్శనల ద్వారా పిల్లల్లో శాస్త్రీయ దృక్పథం ఏర్పడుతుంది" అని ఆయన వివరించారు. క్రమశిక్షణ, సమయపాలన, మర్యాద, సహకారం వంటి విలువలు కూడా ఈ శిబిరంలో భాగమని, వీటిని జీవితాంతం పాటించాలని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించి, రోజూ సమయానికి శిబిరానికి పంపించాలని కోరారు.ప్రిన్సిపల్ డాక్టర్ జి. అనిత మాట్లాడుతూ.. శిబిరం ద్వారా పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను వెలికితీయడమే లక్ష్యమని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈటీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్, సుమాదేవి, ఏఎంవో మన్మోహన్, కమలాపూర్, ఎంఈఓ శ్రీధర్,గూడూరు సర్పంచ్ బండి వనజ కళాధర్, ఉప సర్పంచ్ మమత నాగరాజు, ఏపీసీ చైర్మన్ కె.సరిత తో పాటు తల్లిదండ్రులు, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## కష్టపడి ఇష్టంగాచదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

రాయపర్తి ప్రభాతవార్త మే 11



ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల సందర్భంగా రాయపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన ఐఎఫ్పీ, ఐడీపీ ప్యానెల్‌లను గ్రామ సర్పంచ్ గారే సంహేద్ర బిక్షపతి ప్రారంభించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయ కుమారి,అధ్యాపకులు సోమయ్య,ప్రభాకర్, రాజు ,నాగరాజు, ఉపేంద్ర చారి, శ్రీనివాస్ బాలకృష్ణ, రాజేందర్ ,విద్యార్థులు, పాల్గొన్నారు

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా వారోత్సవాలు

పరకాల మే 11 (ప్రభాత వార్త )

పరకాల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా వారోత్సవాలను నిర్వహించారు.సోమవారం పరకాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్య వారోత్సవాల సందర్భంగా ఐ ఎఫ్ పి ఎస్ అండ్ ఐ డి పి ఎస్ లను కళాశాల ప్రిన్సిపల్ కె సంపత్ కుమార్ ప్రారంభించారు . ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. కార్పొరేట్ కళాశాలకు దీటుగా డిజిటల్ విద్యను ప్రభుత్వ కళాశాలలో అందిస్తున్నట్లు చెప్పారు.ఐఐటీ,జె ఈ ఈ,నీట్,ఈఏపీఎస్ఈటిలాంటి పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం నుండి విద్యార్థులకు ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజనం అందించబడుతుందన్నారు.ఈ సదుపాయాలన్నింటిని వినియోగించుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.2026 2027 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లకు కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ అల్లే దశరథం, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు

# జనం దృష్టి మళ్లించడానికే రైతుల పేరుతో రాజకీయం

పరకాల మే 11 (ప్రభాత వార్త )

బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవకతవకల నుంచి జనం దృష్టిని మళ్లించేందుకు బీఆర్ఎస్ నాయకులు రైతుల పేరుతో రాజకీయానికి తెరలేపారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మార్క రఘుపతి గౌడ్ ఒక ప్రకటన లోవిమర్శించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న బాధలకు అప్పటి బీఆర్ఎస్ కారణం అని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో వారి కార్యకర్తలకు దోచిపెట్టడం కోసం ధాన్యం కొనుగోళ్లలో తాలు, తరుగు పేరిట అడ్డగోలుగా క్వింటాళ్ల కొద్దీ కోతలు పెట్టారని విమర్శించారు.విచ్చలవిడిగా అవినీతికి పాల్పడి అధికారం కోల్పోయాక సన్నాయి నొక్కులు నొక్కుతూ బీఆర్ఎస్ నేతలు రాజకీయ పబ్బం గడుపుతున్నారని చెప్పారు.బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపైనా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైనా రోజు బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ. వేల కోట్ల అవినీతికి పాల్పడి, నాణ్యత లోపంతో ప్రాజెక్టును నిర్మించడానికి కారణమైన బీఆర్ఎస్ నాయకులు మళ్లీ పాత పాటే పాడడం శోచనీయం అన్నారు. బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మాని ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వానికి అర్థవంతమైన సలహాలు, సూచనలు అందివ్వాలని కోరారు

## లేబర్ కోడ్‌ల రద్దుకు కార్మికుల ఐక్య పోరాటం అవసరం

### జీవో ప్రతులను దహనం చేసిన సీఐటీయూ నాయకులు

మరిపెడ: మే11:(ప్రభాత వార్త )

;కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దురదృష్టకరమని, కార్మికులకు నష్టం చేసే ఈ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ మరిపెడ మండల నాయకులు కొండ ఉప్పలయ్య డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకు కార్మికులు ఐక్యంగా ఉండి పోరాటాన్ని ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మరిపెడ మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వ



ర్యంలో జీవో ప్రతులను దహనం చేశారు.ఈ సందర్భంగా కొండ ఉప్పలయ్య మాట్లాడు తూ.. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను కార్మిక సంఘాలతో చర్చించకుండా, వారి అభిప్రాయాలు తీసుకోకుండా తొలగించడం కార్మికులపై కక్ష సాధింపేనని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన కార్మిక చట్టాలు కార్మికుల శ్రేయస్సును కాపాడేలా ఉన్నాయని, కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లు మాత్రం కార్మిక హక్కులను అణిచివేసే విధంగా ఉన్నాయని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా కార్మిక వర్గం పోరాటానికి సిద్ధమైందన్నారు. దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమాలకు కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు కొండ వెంకన్న, సురబోయిన బిక్షం, జనక సైదులు, హేమ, శ్రీను, జామ్లు మంగమ్మ, లక్ష్మి ృ, మల్లయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్ష స్వాములకు పండ్లు పంపిణీ చేసిన ఎస్ఐ.

బయ్యారం,ప్రభాతవార్త,మే 11.

బయ్యారం మండల కేంద్రం శ్రీ కోదండసీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో సోమవారం సాయంత్రం కరీంనగర్ నుండి భద్రాచలం వెళ్లే హనుమాన్ స్వాములకు రామాలయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బయ్యారం ఎస్ఐ ప్రశాంత్ బాబు చేతుల మీదుగా పండ్లు పంపిణీ చేశారు.దీక్షలో ఉన్న స్వాములు ఎస్ఐ ని అభినందించి ఆశీస్సులు అందజేశారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలదారులు, ఆలయ కమిటీ సభ్యులు,భక్తులుతదితరులు పాల్గొన్నారు.

